

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహర్
ఉ॥ 05 : 02

## టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ వి.పి.గౌతమ్



16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 24, మార్చి 2024 16 పేజీలు





# దివ్య భద్రాద్రి కోసం !

**స్థల సేకరణ కసరత్తులు**

- 48 ఇండ్లు తొలగించే ఛాన్స్
- ఇంటి యజమానుల అంగీకారమే ప్రధానం
- త్వరలోనే వారితో సంప్రదింపులు
- ఎలక్షన్ కోడ్ ముగిసాక పనులు ముందుకు
- రామాలయం ప్రగతికి మాస్టర్ ప్లాన్

8 లో..

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి రామాలయం ప్రగతి రామభక్తుల చిరకాల స్వప్నం...! యాదాద్రిలా భద్రాద్రిని చూడాలనేది అందరి కోరిక ...! గతంలోనే ఇది సాధ్యమవుతుందని భావించగా ఆఖరి క్షణంలో భక్తుల ఆశలు అడియా శలయ్యాయి ...! ఇటీవల సీఎంతో పాటు పలువురు మంత్రుల నోట దివ్యభద్రాద్రి అంశం వెలుగు చూడడంతో రామభక్తుల్లో మళ్లీ ఆశలు చిగురిం చాయి...! మన సీతారామరాజుకు మళ్ళీ మంచి రోజులు రానున్నాయంటూ సంబ్రమాశ్చర్యాలు వెల్లువెత్తుతున్నాయి ...! కానీ ఆలయ అభివృద్ధి ప్రధానంగా స్థలం పైనే ఆధారపడి ఉంది ...! చాలినంత స్థలం ఉంటేనే సుందర భద్రాద్రి సాధ్యమ వుతుంది ...! ఇదే విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు ఉపక్రమి ంచింది ...! ఈ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు ఆలయం చుట్టూ స్థల సేకరణపై కసరత్తులు చేస్తున్నారు ...! 48 ఇండ్లు తొలగించాల్సి వస్తుందని ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం ...! అయితే ఇంటి యజమానులు అంగీకారిస్తేనే అడుగులు ముందుకు పడే అవకాశం కనిపిస్తుంది. దివ్యభద్రాద్రి ముందడుగుపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

### స్థల సేకరణ కసరత్తులు

భద్రాచలం పుణ్యక్షేత్రమే కాదు ... పుణ్యతీర్ధం కూడా. శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణ సమేతుడై

# తెరవెనుక నేతలు! తెరపైన వారసులు!



- ఖమ్మం ఎంపీ స్థానం కోసం తహతహ
- కాంగ్రెస్‌లో వారసత్వ సంప్రదాయం
- పారాషూట్ నేతలకు చెక్‌పెట్టే ఎత్తుగడ



**ఖమ్మం ప్రభాతవార్త:**

మంచి కొంచేమైనా చాలు... విత్తనం చిన్నదైనా పర్వాలేదు.. అనే సామెతను పాటిస్తున్నట్లుంది జిల్లాకు చెందిన బడా ప్రజా ప్రతినిధుల వ్యవహార శైలి ఫలితం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నదే టార్గెట్‌గా ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఖమ్మంజిల్లా రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని వారసత్వ సంప్రదాయం జిల్లాలో తెరపైన కనిపిస్తోంది. తెర వెనుక డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఉంటూనే వారి రాజకీయ వారసులను తెరపైకి రంగ ప్రవేశం చేపిస్తున్నారు. మల్లు భట్టి విక్రమార్క భార్య మల్లు నందిని, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేంధర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి పేర్లు ప్రస్తుతం తెరపైన చక్కర్లు కొడుతున్నాయి. ఏ మాట విన్న

2 లో..



# మొదలైన భగీరథ.. కష్టాలు

**వరుస లీకేజీలతో అవస్థలు**

8వ పేజీలో...

**ముంచుకొస్తున్న మంచినీటి ఎద్దడి**

**చేతి పంపులు బాగుచేస్తున్న అధికారులు**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-** తాగునీటి కరువు తరుముకొస్తున్న వేళ భగీరథ కష్టాలు మొదలయ్యాయి.ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటు తుండగా మరో పక్క మిషన్ భగీరథ పైపుల వరస లీకేజీల కలవరపెడు తున్నాయి. వెరశి ఈవేసవిలో కొన్ని ప్రాంతాల్లో దాహార్తి తీర్చి దారి లేక అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయక తప్పడం లేదు.ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని పాత చేతి పంపులన్నింటిని బాగుచేసి పనిలో అధికారులు బిజీ అయ్యారు.మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీల వ్యవహారంపై ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి


ఎస్పీ రోహిత్‌రాజు



16వ పేజీలో...

# దండకారణ్యంలో అలజడి

- పిడియా గుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలు
- మావోయిస్టులకు జవాన్ల మధ్య ఎదురు కాల్పులు
- ఇద్దరు మావోయిస్టులు మృతి
- ఈఐడీ బాంబ్ పేలి ఇద్దరు బస్తర్ ఫైటర్స్‌కు గాయాలు
- పీడియా అటవీ ప్రాంతంలో ఘటన



2 లో..

**చర్ల, ప్రభాతవార్త :**

## అన్యాక్రాంత భూమికి కలెక్టర్ చొరవ

**శ్రీ ఆంజనేయస్వామికి అప్పగింత**

**గ్రామస్తులు కలెక్టర్‌కు సన్మానం**

**రఘునాధపాలెం, మార్చి23, ప్రభాతవార్త:–**

అన్యాక్రాంత భూమికి పరిష్కారం మార్గం లభించింది.ఏళ్ల తరబడి సుమారు 3.10ఎకరాల భూమి గతంలో అన్యాక్రాంతానికి గురైంది.దీంతో గ్రామస్థులు ఏకమై జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆశ్రయించడంతో ఎట్టకేలకు అన్యాక్రాంతానికి పాల్పడిన భూమి చిక్కుముడి వీడింది.శ్రీశ్రీ సర్కిల్ వద్ద 504 సర్వే నెంబర్‌లో గల 3.10ఎకరాల భూమి 1966 సంవత్సరంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉంది.అట్టి భూమిని కలెక్టర్ ప్రత్యేక చొరవతీసుకొని సర్వే రికార్డు పరిశీలన చేసిన అనంతరం తిరిగి అప్పగించడం జరిగింది.దీనికి కృతజ్ఞతగా టేకులపల్లి గ్రామస్తులు, రైతులు కలెక్టర్‌ను స్వయంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొదిళ్ల పెద్దపాపారావు, పొదిళ్ల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు ఉన్నారు.

## ప్రాంగణ నియామకాల్లో సత్తాచాటిన ప్రియదర్శిని

**ఖమ్మం,విద్యావిభాగం,మార్చి23, ప్రభాతవార్త:–**

ప్రియదర్శిని సాంకేతిక మహిళల కళాశాలలో శనివారం జరిగిన ఐసిటి ఆకాడమీలో ఆధ్వర్యంలో ఎద్వేదా హైదరాబాద్ వారు జరిపిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు సత్తాచాటారు. ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన సిఎంఓ రామ్‌కుమార్,ప్రతినిధులు బి.రాజేశ్వరి, హెచ్‌ఆర్ టీమ్ లీడర్లు అక్షయ,అన్వర్‌లు నియామమాల్లో పాల్గొన్నారు.మొత్తం 138 మంది విద్యార్థులను రెండు రౌండ్లు బృంద చర్చ ముఖాముఖి జరగగా




20మంది ఎంపిక అయ్యారని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈఆర్ సందర్భంగా కళాశాల చైర్మన్ కాకటపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఎద్వేదా సంస్థ వారిని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు**

**ఖమ్మం, మార్చి23, ప్రభాతవార్త:–**

జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్, డిప్యూటి సూపరిటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎంసిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, ఆర్‌ఎంఓలు డాక్టర్ అమర్, ఏఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరామ్, డిప్యూటీ డిఎమ్ హెచ్ డాక్టర్ సైదులు, ఎన్‌హెచ్‌ఎం నుండి నిలోహన హాజరు అయ్యారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో యూనివర్శిటీ కోసం పోరాటం

**కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త:–**

భగత్‌సింగ్ 93వవర్ధంతిని పిడిఎస్‌యు ఖమ్మంజిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలో ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్ ఫోటోకి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ భగత్‌సింగ్ దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని నేడు దేశంలో స్వదేశి పాలకులే దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో పెడుతున్నారని అన్నారు.మరొకవైపు నేడే దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని విద్యను మొత్తం కాషాయికరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రశ్నించే గొంతులపై ఉపా చట్టాలను ప్రయోగిస్తున్నారని, ఎన్నికల నేపథ్యంలో నేడు సిఏఏ తీసుకువచ్చారని, కావున మోడీ మతోన్మాద విద్యా,కార్మిక వ్యతిరేక విధానా లకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలని వారు విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు రామకృష్ణ, ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ అటానమస్ డిగ్రీ నాయకులు అజయ్ నికిత విజయ మణి కంఠ భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సినిమా పాటలతో ఉర్రుతులూగించిన రామ్ మిర్యాల

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి23, ప్రభాతవార్త:–**



శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజుల పాటు జరిగిన శ్రీ చైతన్య ఉత్సవ్ 2024 సెలబ్రేషన్ వేడుకల్లో ప్రముఖ సింగర్ రామ్ మిర్యాల తన మిత్ర బృందం సినీ పాటలతో సందడి చేశారు.సినీ పాటలకు సభా ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థిని, విద్యార్థులు అదరగొట్టారు.రామ్ మిర్యాల ఆలపించిన పాటలు యువత ను విశేషంగా ఆకట్టుకున్నాయి .శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో అలజడి

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. దండకారణ్యంలో పిడియా ప్రాంతం మావోయిస్టులకు పెట్టిన కోట వంటింది. ఛత్తీస్‌గఢ్‌లోకి మావోయిస్టులు ఆరంగ్రేటం చేసిన దగ్గర నుంచి ఈ ప్రాంతానికి పోలీసు బలగాలు వెళ్ళిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలోని అంత తేలికగా ఎవరూ వెళ్ళడానికి సాహసించరు. ఎవరైనా ఈ ప్రాంతానికి వెళ్ళాలంటే మావోయిస్టుల పర్మిషన్ తప్పనిసరి. అటువంటి శత్రుదర్భేరిమైన ఈ ప్రాంతానికి భద్రతా బలగాలు చొచ్చుకు వచ్చాయి. బీజాపూర్, దంతెవాడ, సుకుమా, సరిహద్దు ప్రాంతమే పిడియా పూర్తి దండకారణ్యాం ఎత్తున గుట్టలు కలిగి ఉంటుంది. ఈ అటవీ ప్రాంతం మావోయిస్టుల షెల్డర్ జోన్ చెప్పుకుంటారు. మావోయిస్టుల అణచివేతే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు మావోల షెల్టర్ జోన్‌లపై కన్నేసారు. ఈ క్రమంలో వారి ప్రాంతాలను ముందుగా గుర్తించి ఒక్కొక్క ప్రాంతంపై దాడులు చేస్తున్నారు. అందులో బాగంగా శనివారం బీజాపూర్ దంతెవాడ సుకుమా జిల్లా డీఆర్జీ జవాన్లు బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు పిడియా ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. భద్రతా బలగాల రాకను ముందుగా గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురి కొంత సేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని శోధించగా ఇద్దరు మావోయిస్టు మృతదేహాలను గుర్తించి వాటిని తరలించే ప్రక్రియలో ముందుకు సాగుతుండగా భద్రతా బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు ఐఈడీ బాంబ్‌ను పేల్చారు. ఈ ఘటనలో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. జవాన్లకు గాయాలు అవ్వడంతో హుటాహుటిన పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి హెలికాప్ట్ పంపించారు. గాయపడిన వారు దంతెవాడ జిల్లాకు చెందిన వారని, ఆ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ తెలిపారు.

జవాన్లను చికిత్స నిమిత్తం హెలికాప్టర్ సాయంతో రాయ్‌పూర్ తరలించారు. మూడు జిల్లాల ఎస్పీలు జితేంద్రకుమార్‌యాదవ్, కిరణ్ చవాన్ గౌరవ్‌రాయ్ ఎదురుకాల్పుల విషయాన్ని ధృవీకరించారు.

## తెర వెనుక నేతలు...!! తెరపైన వారసులు...!!

ఈ మూడు పేర్లే ప్రచారంలో మోత మోగిపోతున్నాయి. రాష్ట్ర రాజకీయాలను శాసించగల సత్తా కలిగిన ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌కు కంచు కోటలుగా గత దశాబ్ద కాలంగా వస్తూ ఉంది.రాష్ట్రంలో రాజకీయాలు ఎలా ఉన్నా వాటిని ఒంటిచేత్తో చక్రం తిప్పగలిగే నేతలు నాటి నుంచి నేటి వరకు ఖమ్మం జిల్లా నుంచే ఉత్పన్నం కావటం విశేషం. అం డ ఉంటే కొండనైనా పాకవచ్చుఅనే సామెతను పాలవుతూఉన్నారు మన చోటా నేతలు.

**పబ్లిక్‌లో వీరు పొలిటికల్ లీడర్లనేనా...?**

రాజకీయంగా ఎటువంటి అనుభవం లేని "షో"కేష్ నాయకులుగా చెలామణి అవుతున్నారు.కాని వీరి కుటుంబ రాజకీయ నేపథ్యం పరిశీలిస్తే మాత్రం పొలిటికల్ వారసులుగా చెప్పుకోవచ్చు.తుమ్మలనాగేశ్వరరావుకు రాజకీయ ఉద్దండులు అనే ముద్ర ఉంది. ఆయన వారసుడిగా తనయుడు తుమ్మల యుగేందర్ ఆడపా దడపా తండ్రికి చేదోడు వాదోడుగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు.మల్లు భట్టి విక్రమార్క సతిమణి మల్లు నందిని కూడా భర్తకు రైట్‌హ్యాండ్‌గా పనిచేస్తూ వస్తున్నారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఇటీవల జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో తనదైన శైలిలో తెరపైకి వచ్చి ప్రచారంలో పాల్గొన్నారు.వీరి ముగ్గురికి రాజకీయ నేపథ్యం ఉన్నప్పటికి ప్రత్యక్షంగా ఎవ్వరి అండ లేకుండా రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు లేవు. రాజకీయ క్షేత్రంలో తలపడి పోటీల్లో సింగిల్‌గా గెలుపొందే నేతలు కూడా కాదు. పబ్లిక్‌లో వీరు పొలిటికల్ లీడర్లుగా అంతా ఫేమస్ అయిన నాయకులు కాదు.కానీ ఖమ్మం ఎంపీ స్థానం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతున్నారు. దీనికి కారణం లేకపోలేదు. తెర వెనుక ఉన్న నేతలను చూసి ఓట్లు వస్తాయనే నమ్మకంతో వ్యూహాలకు పదును పెడుతున్నారు.వీరు రాజకీయంగా కొత్తే అయినప్పటికి రాజకీయ నేపథ్యం మాత్రం పాతదిగానే ఉండటం విశేషం.

**–సునాయసంగా గెలిచే స్థానం ఖమ్మం–**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కంచుకోటగా మారింది. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7నియోజకవర్గాలు ఉండగా ఆ ఏడు స్థానాలు కూడా కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నాయి.కొత్తగూడెం స్థానం సిపిఐ ఖాతాలో ఉన్నప్పటికి ఆ పార్టీ కాంగ్రెస్‌కు జోడిగా పనిచేస్తోంది.ప్రత్యర్థి పార్టీకి ఎక్కడా కూడా స్థానం లేకుండా పోయింది.పార్లమెంట్ ఎన్నికల్లో ఏ కోణం నుంచి చూసినా కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.రాజకీయ నేపథ్యం కలిగిన పొలిటికల్ వారసులు ఏ చిన్నపాటి ప్రయత్నం చేసి సీటు సంపాదించిన గెలుపు ఖాయమనే వ్యూహంలో గల్లి నుంచి ఢిల్లీ దాకా పైరవీలు చేయడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.సీటు వచ్చిందంటే చాలు తమ ఖాతాలోకి ఎంపీస్థానం వచ్చి చేరుతుందనే దృడమైన విశ్వాసమే అందుకు కారణం.ప్రత్యర్థి పార్టీలు దుమ్మెత్తిపోస్తాయని తెలిసి కూడా రాజకీయ వారసులు రంగ ప్రవేశం కోసం నానా ఆగచాట్లు పడుతున్నారు.ఇదే సరైన అదునుగా భావించి తన వారసులను ప్రజా ప్రతినిధులుగా చేసుకోవాలని ఎవ్వరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.ఖమ్మం స్థానం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ వరకు రంగంలోకి దింపి గెలిపించుకోంటామనే భరోసాను కల్పించారు.అందుకు అనుకూల వాతావరణం ఉంది.అటువంటి స్థానంలో ఢిల్లీ అగ్ర నేతలు పోటి చేయడం లేదని తెలిపోయాక స్థానికంగా ఉన్న వారసత్వ నేతలు తమ ప్రయత్నాలకు మరింత పదును పెట్టారు. ఏ కోణం నుంచి చూసిన ఖమ్మం స్థానం సునాయసంగా గెలుస్తామనే ధీమా ఉంది.అభ్యర్థి ఎవరన్నది ముఖ్యం కాదు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటిలో ఉన్న అభ్యర్థి గెలవడమే తరువాయిగా ఉంది ఇక్కడ పరిస్థితి. అందుకే జిల్లాకు చెందిన అగ్ర నేతల పొలిటికల్ వారసులను ముందు వరుసలో ఉంచారు.

**రూ.200కోట్లు పెట్టి రంగంలోకి దిగాల్సిన స్థానం**

ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటి చేసి గెలుపొందాలంటే సాధారణంగా ఒక అభ్యర్థి సుమారు 200కోట్లు ఖర్చు పెట్టిన గెలుస్తామనే ధీమా అనుమానమే. అటువంటి స్థానం కోసం జిల్లాకు చెందిన బడా ప్రజా ప్రతినిధుల పొలిటికల్ వారసులు తెరపైకి రంగ ప్రవేశం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ సోదరుడి కోసం ఎంత డబ్బుఅయినా ఖర్చు పెడతాడు అనే యోచనలో ఓటర్లు ఉండి ఉండవచ్చు. తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ చాణుక్యునిగా పేరొంది జిల్లాలో ఉన్న ద్వితియ శ్రేణి నేతలను తమ వైపు తిప్పుకొని ఓటు బ్యాంకును రాబట్టుకుంటారు అనే యోచన కూడా ఓటర్లలో ఉండి ఉండవచ్చు. ఇక మల్లు భట్టి విక్రమార్క సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ రాష్ట్ర స్థాయిలో ప్రముఖ పాత్ర పోషిస్తూ వరుసగా ప్రజా ప్రతినిధిగా జిల్లా ప్రజలకు సుపరిచితులుగా ఉంటూ వస్తున్నారు.ఈ నేపద్యంలో గల్లి గల్లీకి ఓట్లు అడిగి తమ వారసులను గెలిపించుకుంటారనే ఆలోచన వారిలో ఉండి ఉండవచ్చు. లేదా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సునామీలా దూసుకువచ్చింది.ఈ సునామీ దాటికి ఓటర్లు తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారనే ఏకైక ఆలోచనతో వీరిని రంగంలోకి దింపేందుకు రాజకీయ అరగేట్రం చేయించేందుకు తహతహలాడుతున్నారు.ప్రతిపక్ష పార్టీ పాలనపక్ష పార్టీలు రెండు బలంగా ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు.బలహీనమైన ప్రతిపక్షం ఉండటమే ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.డబ్బు ఏ మేరకు ఖర్చు చేస్తారో ఏమో గాని ఓటర్లు మాత్రం గంగగుత్తగా కాంగ్రెస్‌కు వేస్తారనే నమ్మకంతో గుండెమీద చెయ్యి వేసుకొని నాయకులు నిద్రపోతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటేనే రాజకీయ వారసత్వానికి పెట్టింది పేరుగా వస్తుంది.నల్గొండ జిల్లాలో జానారెడ్డి వారసులు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్ అండ్ కో, అదే విధంగా రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా గత అనేక ఏండ్లుగా రాజకీయ వారసులు పుట్టుకోస్తూనే ఉన్నారు. అదే సాంప్రదాయం ఖమ్మం జిల్లాకు పాకింది.సీటు వస్తుందా రాదో ఏమో గాని ప్రచారంలో మాత్రం నాయకులు దూసుకుపోతున్నారు.

**పారాషూట్ నేతలకు చెక్‌పెట్టే ఎత్తుగడ:–**

ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ నేతలు ఖమ్మంజిల్లాపై కన్నేశారు. ఖమ్మం నుంచి సునాయసంగా గెలుపొందవచ్చునని కొందరు పారాష్యూట్ నేతలు ఈ స్థానంపై నమ్మకం పెట్టుకున్నారు.గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఖమ్మం సీటు కోసం పైరవీలు చేపట్టారు.అటువంటి నాయకులకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా జిల్లాకు చెందిన మంత్రులు పథకం ప్రకారం పొలిటికల్ వారసుల పేర్లను తెరపైకి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది.పైకి మాత్రం ప్రచారం జోరుగా సాగుతున్న లోలోన మాత్రం ముగ్గురు మంత్రులు ఎక్కడ వారి పొలిటికల్ వారసుల పేర్లను ప్రస్తావించడం లేదు.ముగ్గురు పట్టువదలని విక్రమార్కుల్లా ఖమ్మం స్థానం కోసం ఫైట్ చేస్తుండటంతో ఇతర జిల్లాకు చెందిన నేతలు ఈ స్థానంలో కాలుపెట్టిన లేదా ఏలు పెట్టినా ఇబ్బందులు తలెత్తుతాయని నోరు మెదపకుండా చేయడానికే ఈ ఎత్తుగడ అయ్యి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ముగ్గురిలో ఒకరికి సీటు వస్తే మిగతా వారి పరిస్థితి ఏమిటి..?**

ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం పోటిపడుతున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, తుమ్మల యుగేందర్, మల్లు నందినిలలో ఏ ఒక్కరికి సీటు అదిష్టానం కేటాయిస్తే మిగిలిన వారి పరిస్థితి ఎలా ఉంటుందోనన్నా చర్చ ఇప్పుడు సర్వత్రా కొనసాగుతోంది.సీటు వచ్చిన వారి కోసం మిగతా వారు కలిసి వచ్చి వారి గెలుపుకోసం ప్రయత్నాలు చేస్తారా..? లేక ప్రచారం చేస్తున్నట్లు నటిస్తారా అన్నదే తేలాల్సి ఉంది. నియోజకవర్గాల వారీగా ముగ్గురు మూడు ఆసెంబ్లీ సెగ్మెంట్లలో బలమైన నేతలుగా ఉన్నారు. తుమ్మల నాగేశ్వరరావుకు జిల్లా వ్యాప్తంగా కొంత క్యాడర్ కలిగి ఉన్నారు.మల్లు భట్టి విక్రమార్కకు మధిర మినహాయిస్తే మిగతా స్థానాల్లో తనను నామమాత్రంగానే క్యాడర్ ఉందని చెప్పుకోవాలి.ఇక మాస్ లీడర్‌గా ప్రజల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పేరొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కొంత పరిచయం జిల్లా ప్రజలకు అవసరం లేదనే చెప్పుకోవాలి. వీరి ముగ్గురిలో పొంగులేటి ప్రసాద్‌రెడ్డి వైపే కాస్త మొగ్గు ఉన్నట్లు కనిపిస్తోంది. ఆర్థిక బలం,అంగబలం ప్రజల్లో మంచి జోష్ ఉన్న నేతగా కొనసాగుతున్నారు. వీరి ముగ్గురిలో ఎవరికి సీటు వచ్చినా మిగతా మంత్రులు ఏ మేరకు ప్రచారంలో పాల్గొని వారి గెలుపుకోసం ప్రయత్నం చేస్తారో అన్నదే ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. ఖమ్మం సీటు అంశంలో ఏ మాత్రం తేడా వచ్చిన దాని ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.ముగ్గురు మంత్రుల మధ్య ఏ మాత్రం పొరపక్షాలు వచ్చాయంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం చూపుతాయనే కొందరు అంచనా వేస్తూ అవకాశం కోసం ప్రత్యర్థి పార్టీలు ఎదురుచూస్తున్నాయి. ఖమ్మం నుంచే అందుకు శ్రీకారం కావచ్చుఅని లెక్కలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాన్ని నడిపించాలన్నా చేతులారా చేజార్చుకోవాలన్నా ఖమ్మం పార్లమెంటు ఎన్నికలే వారి రాజకీయ భవితవ్యానికి గీటురాయిగా మారిందని చెప్పుకోవచ్చు.కలిసి కట్టుగా పనిచేసి శభాష్ అనిపించుకుంటారో...లేక వీధిన పడి బజారు కెక్కుతారో వారి చేతుల్లోనే ఉంది.ఇది తేలాలంటే మరికొన్నిరోజులు వేచి చూడక తప్పదు..

# చోరీ కేసులో ఇద్దరు దొంగల అరెస్టు

*మధిరరూరల్, మార్చి 23, ప్రభాతవార్త:*

ఈనెల 13వతేదీన మధిరలోని అంబేద్కర్‌సెంటర్లో ఉన్న ఓ మెడికల్ షాపులో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను అరెస్టు చేశామని సీఐ డి.మధు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మధిర అంబేద్కర్ సెంటర్లోని ప్రభంజన్ మెడికల్ షాపులో ఈనెల 13వతేదీ రాత్రి ఇద్దరు దొంగలు రూ.30వేలు చోరీ చేశారని షాపు యజమాని రామాల పుల్లారావు ఫిర్యాదు చేశాడు. శనివారం మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తమ సిబ్బందితో మధిరలోని నందిగామ క్రాస్‌రోడ్డులో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకుని విచారించగా విజయవాడ సత్యనారాయణపురం ఐదో



పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు వారాల క్రితం ఒక ద్విచక్రవాహనాన్ని చోరీ చేశామని దాన్ని అమ్మేందుకు నందిగామ వెళ్తున్నామని తెలిపారన్నారు. ఈనెల 13వతేదీ అర్ధరాత్రి మధిరలోని ప్రభంజన్ మెడికల్ షాపు తాళాలు పగులగొట్టి రూ.30వేల నగదును చోరీ చేశామని ఒప్పుకున్నారని సీఐ వెల్లడించారు. ఈ చోరీ కేసులో నిందితులైన షేక్.జహంగీర్, పోకల ప్రవీణ్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మధు తెలిపారు. మధిరలో మరో రెండు చోరీలకు సంబంధించి త్వరలోనే దొంగలను పట్టుకొని సొమ్మును రికవరీ చేస్తామని సీఐ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్యను సీఐ అభినందించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలకు మరమ్మత్తులు చేయటం జరిగిందన్నారు. రాత్రుల సమయాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

హిజ్రాలపై ఉక్కుపాదం మోపుతాం-సీఐ మధు

ప్రజలనుంచి డబ్బులు వసూలు చేస్తున్న హిజ్రాలపై ఉక్కుపాదం మోపుతామని సీఐ మధు హెచ్చరించారు. మధిర రైల్వే గేట్ సమీపంలో కొంతమంది హిజ్రాలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అందిన ఫిర్యాదులపై సీఐ పైవిధంగా స్పందించారు. ఎవరైనా హిజ్రాలు ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ఉద్యోగం అడ్డుకాదు... కుల ఆచారానికి...

### - హోలీ ఆడి అందరినీ ఆశ్చర్యపర్చిన అంగన్‌వాడీ టీచర్

*చంద్రుగొండ, మార్చి 23 - ప్రభాతవార్త:*

నేటి సమాజం డిజిటల్ వైపు పరుగులు పెడుతున్న క్రమంలో క్రమం తప్పకుండా తమ కుల ఆచారాలను పాటిస్తూ తమ పూర్వీకులు అందించిన ఆచారాలను, ప్రస్తుత సమాజంలో వారు చేస్తున్న ఉద్యోగాలను సైతం మరిచి ఓ అంగన్‌వాడీ టీచర్ ఆడిపాడి పాత్రికేయుల వద్దనే హోలీ మామూలు వసూలు చేసి అక్కడున్న అందరిని ఆశ్చర్యపర్చిన ఘటన... వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలంలో శనివారం రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ్ ప్రాజెక్టు సమావేశానికి చంద్రుగొండ మండలంతో పాటు అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు మండలాలక ఐసీడీఎస్, సూపర్‌వైజర్లు, ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. పోషణ పక్వాడ్‌పై సీడీపీవో నిర్మలజ్యోతి సమావేశం నిర్వహించారు. ఆ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు కొందరు పాత్రికేయులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ జరిగిన కార్యక్రమాన్ని అంతా కవర్ చేసి, కార్యక్రమం అయిపోయిన తర్వాత అందులోనే ఓ అంగన్‌వాడీ టీచర్ రేపు జరిగే హోలీ పండుగ సందర్భంగా ఓ సీనియర్ పాత్రికేయుడు చుట్టూ ముట్టి గజ్జ కట్టి ఆడిపాడి ఆ పాత్రికేయుడి వద్ద హోలీ మామూలు వసూలు చేయడంతో అక్కడ ఉన్న వారందరూ ఆశ్చర్యపోయారు. అవాక్కయ్యారు. తాము చేస్తుంది ప్రభుత్వ ఉద్యోగమైనా సరే గిరిజన (లంబాడీ) సంప్రదాయ, ఆచారాలలో అతి పవిత్రమైన హోలీ పండుగ సందర్భంగా ఆడిపాడి మామూలు వసూలు చేస్తూ పండుగను జరుపుకుంటున్న సమయంలో వచ్చే ఆనందం అంతా ఇంతా కాదు... దాన్ని దేనితో కొలవలేనిది... అది మరి ప్రజా ప్రతినిధులతో



పాటు ప్రభుత్వ ఉద్యోగులను అందరినీ భయపెట్టించే పాత్రికేయులు వద్ద వసూలు చేయడం, రేపు జరిగే హోలీ పండుగను మేము ముందుగానే జరుపుకున్నంత ఆనందంగా ఉందంటూ అంగన్‌వాడీ టీచర్ అన్నారు. ఆ అంగన్‌వాడీ టీచర్‌కు అక్కడే ఉన్న మరికొందరు అంగన్‌వాడీ టీచర్లు, పాత్రికేయులు అయినా సరే హోలీ మామూలు ఇవ్వాల్సిందే అంటూ వేసిన కేరింతలు అక్కడున్న అందరినీ ఆనంద పర్చింది. పాత్రికేయులు సైతం హోలీ మామూలు ఇచ్చి గిరిజన (లంబాడీ)లదీవెనలు పొందారు.

# ముగిసిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ





*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:*

జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజుల పాటు జరిగిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పొందారు. ముందుగా ఓఎస్‌డి సాయి మనోహర్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి వారం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ షెడ్యూల్‌ను ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ ఈ శిక్షణలో వారం రోజులుగా పాల్గొని నేర్చుకున్న కొత్త విషయాలను గురించి మెళకువలను గురించి అధికారులను, సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షనను అందించిన గ్రేహౌండ్స్ ట్రైనింగ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్‌పోస్టుల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీస్ సంబంధిత విధులు నిర్వహణ కోసం ఈ ప్రత్యేక శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఆపరేషన్స్ ఆర్ఐ లాల్‌బాబు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*

కప్పలబంధం గ్రామ పెద్దలు కోటిపల్లి కుమారుడు దుర్గా ప్రసాద్, శశిరేఖ వివాహ వేడుకకు శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, లాలయ్య, కృష్ణారెడ్డి, ఎంపిటిసి గోపిరెడ్డి, గోపి, బాగం ప్రభాకర్, బైర్ల కాంతారావు, ఉస్మాన్, తురాబలి పాల్గొన్నారు.



## పది పరీక్షకు ఒకరు గైర్హాజరు

**కల్లూరు:** కల్లూరులో శనివారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షకు ఒకరు గైర్హాజరు అయ్యారు. మొత్తం 658 మంది విద్యార్థులకు 657 మంది విద్యార్థులు హాజరవ్వగా ఒకరు గైర్హాజరు అయ్యారు.

# నేరాలు-దారుణాలు

## నగరపాలకసంస్థ కార్యాలయ ఉద్యోగి పోతురాజు రమేష్ మృతి

*కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త:-*



ఖమ్మంనగరపాలక సంస్థ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పోతురాజు రమేష్ శనివారం మృతిచెందారు. తను కొంత కాలంగా క్యాన్సర్ వ్యాదితో బాధపడుతూ విధులకు సెలవుల్లో ఉన్నారు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రమేష్ మృతిపై తోటి ఉద్యోగులు, స్నేహితులు సంతాపం తెలియజేశారు. రమేష్ స్నేహితులతో స్నేహశిలిగా మెలిగేవారు. స్నేహితులమనస్సుల్లో ఎప్పటికి నిలిచే ఉంటాడని కుటుంబ ఉన్నతికి ఆహర్నిశలు శ్రమించి భవితకు బంగారు బాటలు వేసి ఆకాల మరణంతో అనంత లోకాలకు వెళ్లిన రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిపై నిఘా

### లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

### వివరాలను గోప్యంగా ఉంచుతాం

### ఏసిపి డిఎస్పీ రమేష్





*క్రైం ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:-*

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న క్రింది స్ధాయి నుంచి మొదలుకొని జిల్లా స్దాయి వరకు ఎలాంటి అధికారి అయినా లంచాలు అడిగితే నేరుగా ఫిర్యాదు చేయవచ్చుఅని అవినీతి నిరోదకశాఖ ఏసిపి వై.రమేష్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వివిధ శాఖల్లోని ఉద్యోగులు సిబ్బంది సైతం నిత్యం డబ్బులు అడిగిన సందర్భాల్లో నేరుగా ఫిర్యాదు చేసిన యెడల అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యాలయాల్లో పనులు చేసేందుకు వారి అవసరాలు నిమిత్తం వివిధ పనుల కోసం నిత్యం తిప్పుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ సకాలంలో పనులు జరగకా డబ్బులు ఆశించే ఉద్యోగస్తుల బాధ్యతలు అవినీతి నిరోదకశాఖను ఆశ్రయించవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు డిఎస్పీ9154388981, ఇన్‌స్పెక్టరు9154388984, 9154388986, 9154388987 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ టోల్‌ఫ్రీ నెంబర్లు పనిచేయని పక్షంలో 106కు సమాచారం అందించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

## గొలుసు చోరీ పై విచారణ

*క్రైం ఖమ్మం, మార్చి23, ప్రభాతవార్త:-*

నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసుచోరి కలకలం సృష్టించి దొంగలు భారీన పడిన రూ.90వేలు విలువ చేసే 22గ్రాముల బంగారం దొంగలించిన సంఘటనపై విచారణ చేపట్టారు. మామిళ్లగూడెం ఒక కిరాణ దుకాణం వద్దకు ఇద్దరు అగంతకులు ద్విచక్రవాహనంపై వెళుతూ అదే మార్గంలో నిలబడి ఉన్న 2వ వ్యక్తి దుకాణంలోకి వెళ్లి బిస్కెట్లు కొనుగోలు చేసే క్రమంలో మహిళను వెంటాడాడు. సదరు మహిళ అప్రమత్తమవుతున్న తరుణంలో ఆ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. ఈ ఘటన కలకలం సృష్టించడంతో సారథినగర్‌కు చెందిన ఏపూరి పద్మ తన మెడలోని బంగారు గోలుసు చోరికి పాల్పడిన తీరుపై పోలీసులు ఆశ్రయించారు. గొలుసును లాక్కెళ్లిన సమయంలో కొంత ముక్క తెగి చేతిలో ఉండిపోయింది. మిగిలిన గొలుసును జాగ్రత్త పడడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు బంగారం చోరికి గురైనట్లు 2వ పట్టణ సిఐ రమేష్ విచారణ చేశారు.

## బోల్తా కొట్టిన వాహనం

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*



కల్లూరు నుంచి మధిర వెళ్ళే రహదారిలో చెన్నూరు మధ్య హైవే వాహనం ఒకటి పల్టీ కొట్టింది. డ్రైవర్ అతి వేగం, అజాగ్రత్తతో నడటపం వలన వాహనం ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది.




## భగత్‌సింగ్‌కు సీపీయం ఘననివాళి

సారపాక, ప్రభాతవార్త :



భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని సారపాక సీపీయం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. భగత్‌సింగ్ లాంటి త్యాగఘనులులా మళ్ళీ యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, శ్యామల అజయ్‌కుమార్, బర్ల తిరుపతయ్య, కత్రి ప్రతాప్, ఆదూరి నరసింహారావు, బొల్ల ధర్మ, దాస్, సతీష్, వీరన్న, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

### -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణానికి విచ్చేసిన ఆయన ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని అనంతరం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య నివాసంలో పాత్రికేయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ .. ఆనాడు ఎంపీగా ప్రజలు ఆశీర్వదిస్తే కేంద్రమంత్రిగా బాధ్యతలు తీసుకుని భద్రాచలం నియోజకవర్గానికి ఎంతగానో అభివృద్ధి చేశానని, ఈ సారి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియమ్మ టిక్కెట్ ఇచ్చి పంపించిందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించిన నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు, తదితర కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఖమ్మం పట్టణంలోని ప్రశాంత్ నగర్‌కు చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు, రాధాదేవి దంపతులు రూ.1లక్ష విరాళ సమర్పించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# పారిశుధ్య కార్యక్రమాల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

బూర్గంపహాడ్/సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని వార్డులలో సేకరిస్తున్న తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే గ్రామపంచాయతీలోని రికార్డ్సు అన్ని సక్రమంగా నిర్వహించాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠదామం వార్డులలో జరిగే పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రపంచంలోనే పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి వారు కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి ప్రతి రోజు భక్తులు



నలువైపుల నుంచి సారపాక మీదుగా అధిక సంఖ్యలో భద్రాచలం వెళ్తుంటారని, అందుకు సారపాక ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత సంబందిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతి రోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నార్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రటరి సెక్రటరి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని, వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సారపాకలోకి పల్లె ప్రకృతి వనం నర్సరీ సందర్శించి మొక్కలకు ప్రతి రోజు నీళ్ళు పోసి వాటి సంరక్షణ బాధ్యత చూడాలని ఆయన అన్నారు. అనంతరం వైకుంఠ ధామం, వార్డులలో చేపడుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి అయ్యే విదంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కాస్‌కు ఎంపికైన హెల్త్ వెల్‌నెస్ సెంటర్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం పిహెచ్సీ పరిధిలో ఉన్న మారాయిగూడెం హెల్త్ వెల్ నెస్ సెంటర్(సబ్ సెంటర్) ఎన్ కాస్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికేట్ పొందింది. ఈ మేరకు భారత ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆరాధన పట్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేశారు. హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో రోగులకు మెరుగైన వైద్య సదుపాయం అందుతుందా లేదా అని కేంద్ర ఆరోగ్య శాఖ బృందం ఫిబ్రవరి 24వ తేదీన మారాయిగూడెం హెల్త్ వెల్ నెస్ సెంటర్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లోని రికార్డులను పరిశీలించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరికారలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖకు నివేదించారు. కేంద్ర ఆరోగ్య శాఖ బృందం తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి నెలలో పర్యటించి కొన్ని ఆరోగ్య కేంద్రాలను పరిశీలించింది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు కేంద్రాలను ఎన్‌కాస్‌కు ఎంపిక చేసింది. అందులో మారాయిగూడెం హెల్‌వెల్‌నెస్ సెంటర్ ఒకటి. వారి ఇచ్చిన నివేదిక ప్రకారం మారాయిగూడెం హెల్త్ వెల్ నెస్ సెంటర్‌ను ఎన్ కాస్‌కు ఎంపిక చేశారు. ఎన్ కాస్ ఎంపికతో మారాయిగూడెం వెల్‌నెస్ సెంటర్‌లో పలు అభివృద్ధి పనులకు వైద్య ఆరోగ్య పరికరాలకు, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు నిధులను కేటాయించనున్నారు. ఏజెన్సీలోని మారుమూల ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం హెల్త్ వెల్ నెస్ సెంటర్ ఎన్‌కాస్ సర్టిఫికేట్ పొందటం పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో బలరాంనాయక్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని దేవస్థాన అనుబంధ ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని, శ్రీఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. బలరాంనాయక్ వెంట మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, నాయకులు అంగోత్ బలరాంనాయక్, కిషన్‌నాయక్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు శాస్త్రీయ రంగోలి పోటీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం భద్రాచలం డిగ్రీ కళాశాలలో శాస్త్రీయ రంగోలి పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కే.జాన్‌మిల్టర్‌మాట్లాడుతూ .. విద్యార్థులలో క్షయ వ్యాధిపై అవగాహన చాలా అవసరం అని, ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నివారణకై తమ వంతు కృషిగా పాటుపడాలని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ భద్రయ్య మాట్లాడుతూ .. నేషనల్ స్క్రీం సర్వీసెస్ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థి దశలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు, కళాశాల తరుపు నుంచి విద్యార్థులు చైతన్యవంతులుగా చేయడంలో దోహదపడతాయన్నారు. జిల్లా క్షయ నివారణ సమన్వయకర్త సోమయ్య మాట్లాడుతూ .. క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ, టీపీటీ, పీఎంటీబీఎంబీఏ, ఎన్‌పీవై, ఐజీఆర్ఏ టెస్టుల గురించి వివరించి క్షయ వ్యాధి నిర్మూలకై విద్యార్థుల చేత క్షయ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ డిపార్టుమెంట్ డా.శ్రీను, ఎన్ఎస్ఎస్ పీవో శ్యాంప్రసాద్‌రెడ్డి, అకడమిక్ కో.ఆర్డినేటర్ డా.వీరన్న, కామేష్‌రావు, భాగ్య, సమన్వయకర్త డా.సమీరా, టీబీ హెల్త్ విజిటర్ పద్మ, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి

### -ఉపాధి కూలీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు చెల్లించాలని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామసమీపంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఏవీఎస్‌పీ బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా మల్లుదొర మాట్లాడుతూ .. ఉపాధి హామీ పనుల్లో కూలీ పనులు చేస్తున్న వారికి రెండు నెలల నుంచి డబ్బులు చెల్లించడం లేదని ఉపాధి కూలీల పరిస్థితి దయనీయంగా ఉందని, నిత్యావసరాలు కొనుకునేందుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీ పనులు చేస్తున్న ప్రదేశంలో తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు తెల్లం వెంకటేష్, దుర్గారావు, తాటి నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంకురారోపణతో బ్రహ్మోత్సవాలు



అన్నపురెడ్డిపల్లి, మార్చి 23, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంకురారోపణతో శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయంలో విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, రక్షాభందనం, యాగశాల ప్రవేశం,చతుస్థానార్చన, నావేదన, తీర్థప్రసాద గోష్టిని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకుఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయశాఖ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయండి



తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త
పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అటు పాఠశాలలకు, ఇటు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఇబ్బంది కలగకుండా వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి వెల్లడించారు. మండలంలో 57 పోలింగ్ కేంద్రాలు ఉండగా 26 అమ్మ ఆదర్శ పాఠశాలలకు విద్యుత్, తాగునీటి వసతి కల్పించడం కోసం నిధులు మంజూరయ్యాయని, ప్రధానంగా శానిటేషన్, మరుగుదొడ్లకు డోర్ల అమర్చడం, రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్‌లైట్లు ఏర్పాటులో భాగంగా శనివారం మిట్టపల్లి, నూతనకల్ గ్రామాల్లో ఉన్న నాలుగు పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అయితే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్వయం సహాయక సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, సిసిలు సుదర్శన్‌రావు, నరసింహారావు, ఏపిఓ కోటయ్య, పంచాయితీ కార్యదర్శులు షేక్ ఇజాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపు నిర్వాహకులపై కేసు నమోదు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మూడు బెల్ట్‌షాపులపై శుక్రవారం రాత్రి ఎస్సై సుమన్ తన సిబ్బందితో దాడి చేసి రూ.25వేల విలువైన మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న మద్యాన్ని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

## జర్నలిస్టుల పట్ల కేంద్రం మొండివైఖరి విడనాడాలి

### - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:
మీడియా రంగాన్నికేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తుందని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవోను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జర్నలిస్టు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ థాపర్‌లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతిని పురస్కరించుకొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాల డిమాండ్స్ డే పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుద్దుకూరు రామారావు, ఎర్ర ఈశ్వర్, ఏర్పు ల సుధాకర్‌రావు, జునుమాల రమేష్, రాజేష్, బాపట్ల మురళి పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలన అవగాహన ర్యాలీ



మధిరరూరల్, మార్చి 23, ప్రభాతవార్త:
ప్రపంచ క్షయవ్యాధి దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం మధిర సివిల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో టీబీ నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ రెండువారాలకు మించి దగ్గు, తరచూ జ్వరం, ఛాతి నొప్పి రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి కళ్లె పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జబ్బు నిర్ధారణ అయితే ఉచితంగా మందులు, పౌష్టికాహారం నిమిత్తం రూ.500 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎన్.సందీప్, శైలజ, సంధ్య, సల్మాన్‌రాజ్, శ్రీను, రాజు, జానీ పాల్గొన్నారు.

## పాత టెట్ దరఖాస్తు రుసుమునే కొనసాగించాలి

బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త



పాత ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు రుసుమునే కొనసాగించాలని, భారీగాపెంచిన దరఖాస్తు రుసుము రద్దు చేయాలని ఎఐవైఎఫ్ మండల కన్వీనర్ తోటపల్లి దేవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200 రుసుము ఉండగా దానినన రూ. వెయ్యికి పెంచారని, రెండు పేపర్లు రాస్తే గతంలో రూ.300 రుసుము ఉండగా దాన్ని రూ.2 వేలకు పెంచారని అన్నారు. అనేక ఆశలతో, ఆశయాలతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఒక్క కుటుంబం పాలయిందని, నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాలతో రాష్ట్రాన్ని సాధించుకుంటే ఈ మూడింటిని ఒకే కుటుంబం స్వాహా చేసి ప్రజలకు మొండి చేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి లక్ష ఏడువేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, కాంట్రాక్టు పదమే లేకుండా చేస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను మోసగించిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం భారీగా టెట్ దరఖాస్తు రుసుము పెంచి నిరుద్యోగుల నడ్డి విరవడం అమానుషమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన టెట్ దరఖాస్తు రుసుమును రద్దు చేసి పాత రుసుమునే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల చరణ్, బలుగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలతో చెరువులు నింపాలి



బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త
సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి చెరువులను నింపాలని తెలంగాణ రాష్ట్ర కౌలురైతుదారుల సంఘం ఉపాధ్యక్షులు జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తాగునీటి ఎద్దడి తీవ్రతరం అవుతుందని, మిషన్ భగీరథ నీరొక్కటే దిక్కుగా మారిందన్నారు. చెరువుల కింద మొక్కజొన్న, వరి ఇతర పంటలు వేసి పంట చేతికొచ్చే సమయంలో చెరువుల నీటిమట్టం రోజురోజుకు అట్టడుగు స్థాయికి చేరుకుంటుందన్నా యన్నారు. దీంతో వాగులు, కుంటలు, బోర్లు పూర్తిగా ఎండిపోతున్నా యన్నారు. పొలాలకు వెళ్లిన పశువులు, మనుషులు నీటి కోసం విలవిల్లా డుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి సాగర్ నీటిని విడుదల చేసి చెరువులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల నాయకులు బొమ్మినేని కొండల రావు, బోళ్ల ప్రసాదరావు, ఆకెన్ పవన్, మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మధిరరూరల్, మార్చి 23, ప్రభాతవార్త:
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు సూచించారు. శనివారం మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, గాబులు, కుండలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు. ఎవరికైనా రెండురోజులు మించి జ్వరం తగ్గకపోతే వెంటనే పీహెచ్‌సీకి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రదీప్, గ్రామ స్పెషల్ ఆఫీర్ శాస్త్రీ, గ్రామ సెక్రటరీ రాకేష్, ఆశాకార్యకర్త పద్మ పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



మధిరరూరల్, మార్చి 23, ప్రభాతవార్త:
భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం డీవైఎఫ్ఐ, ఐద్వా, రైతు, వ్యవసాయ కార్మిక, సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురూ, సుఖదేవ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిరలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి మతతత్వ బీజేపీ అధికారం చేపడితే దేశానికి, దేశ ప్రజలకే కాదు ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ప్రమాదమని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తితో భారతదేశ సార్వభౌమత్వాన్ని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అప్పగించే బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడుకునేందుకు భగత్‌సింగ్, రాజ్‌గురూ, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగడమే నేటి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు మందా సైదులు, మండవ ఫణీంద్రకుమారి, తేలప్రోలు రాధాకృష్ణ, శీలం నర్సింహారావు, పడకంటి మురళీ, కిషోర్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను కలిసిన సాబీర్‌పాషా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బలరాంనాయక్‌ను శనివారం భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో టీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకుడు రేగా కాంతారావు ప్రధాన అనుచరుడు సాబీర్‌పాషా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. గతంలో వీరి స్నేహ బాంధవ్యాలను గుర్తు చేసుకున్నారు. సాబీర్‌పాషా జన్మదినం సందర్భంగా ఆయనకు బలరాంనాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో త్వరలో సాబీర్‌పాషా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తన సన్నిహితుల ద్వారా మంతనాలు జరుపుతున్నారని సమాచారం.

## మోడీని గద్దె దించేందుకు యువత కార్యోన్ముఖులు కావాలి



కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీని గద్దె దించేందుకు యువత కార్యోన్ముఖులు కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో జరిగిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరాయిపాలన నుంచి దేశాన్ని విముక్తి చేయడం కోసం తమ ప్రాణాలను తునప్రాయంగాఅర్పించిన వారి ఆశయాల సాధన కోసం అందరూ పాటుపడాలని అన్నారు. మోడీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి,భూక్యా శ్రీనివాస్, కే.రత్నకుమారి, వెంకట్, విజయలక్ష్మి, సోమయ్య, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ టిక్కెట్ పిడమర్తికి కేటాయించాలి

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తే కంటోన్మెంట్ నియోజకవర్గం మాదిగ కులానికి చెందిన డాక్టర్ పిడమర్తి రవికి కేటాయించాలని మాదిగ జేఏసీ జేఏసీ జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. బస్టాండ్ కూడలిలో మాదిగ జేఏసీ నాయకులతో శనివారం జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఒకే వర్గానికి ఎంపీ, ఎంఎల్ఏ స్థానాలు కేటాయించకుండా సామాజిక న్యాయం పాటించి తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమాన్ని నడిపి తెలంగాణ స్వరాష్ట్ర కలగా ఉన్న రాష్ట్రాన్ని సాధించిన మాదిగ వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రవికి కంటోన్మెంట్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసిమళ్ల రమేష్, సురేష్, వెంకన్న, రాజేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రామభక్తులకు స్వాగతం పలికినభక్తులు





లక్ష్మీదేవిపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:

కల్లూరు మండలం పుల్లయ్య బంజర పంచాయతీ నుంచి భద్రాచలంకు ఒలిచిన తలంబ్రాలు శ్రీరామునికి సమర్పించేందుకు కాలినడకన భద్రాచలం మహిళలు పురుషులు కలిసి 110 మంది భక్లుఉ తెల్లవారు జామున ఐదు గంటలకు పుల్లయ్య బంజర్ నుంచి పడమట లోకవరం మీదుగా అన్నారుగూడెం నుంచి భద్రాచలం హైవే రోడ్డుకు కాలు నడక దారిన తలంబ్రాలతో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు మండల కేంద్రంలో స్వాగతం పలికారు. భక్లుఉ పది రోజుల నుంచి రామ నామం జపిస్తూ, ధాన్యాన్ని ఒలిచిన తలంబ్రాలు సుమారు రెండు కోట్ల వడ్ల గింజలు గోటితో వలిసి రాములవారికి సమర్పించేందుకు వెళ్లారు.

## భగత్‌సింగ్ ఆశయాలపై పోరాడుదాం

పాల్వంచ అర్బన్, మార్చి 23 - ప్రభాతవార్త:

కామ్రేడ్ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ పట్టణం నటరాజ్ సెంటర్‌నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ...కామ్రేడ్ భగత్‌సింగ్‌పరాయి దేశ పాలన దోపిడిని వ్యతిరేకించాలని నూనుగు మీసాల వయసులో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తూ వీరోచితంగా పోరాడిన యోధుడని వారన్నారు. నాడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఏ హక్కుల కోసం అయితే పోరాడి సాధించుకున్నారు. నేడు నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ హక్కులను ప్రశ్నించే గొంతుకలను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజన్ కార్యదర్శి జకునకల రాంబాబు,



మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా, కొండపైన సత్యనారాయణ, మంకెన వెంకటేశ్వర్లు, వీరమల్ల మల్లయ్య, ఎర్రం శ్రీను, దూలయ్య, నరేష్, సురేష్, వినోద, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణ పక్వాడ్ వారోత్సవాలు






చంద్రుగొండ, మార్చి 23 - ప్రభాతవార్త:

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మూడు మండలాల స్థాయి పోషణ పక్వాడ్ కార్యక్రమం శనివారం చంద్రుగొండలోని రైతు వేదిక భవనంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చంద్రుగొండ, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన గర్బిణీలు, బాలింతలు, చిన్నారులు హాజరయ్యారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి మాట్లాడుతూ... సమతుల ఆహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అన్నారు. గర్బిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, లాభాలను ఆమె వివరించారు. పోషకాహార లోపంతో వచ్చే రోగాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల సూపర్‌వైజర్లు సుజాత, అరుణ, శకుంతల, గంగాజలం, రాణి, నాగలక్ష్మి, లక్ష్మి, పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వాహకులు రాజ్యలక్ష్మి, ఐసీడీఎస్ నిర్వాహకులు లలిత, లత, రాజు, హెచ్‌వీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వలస గిరిజనులపై దాడులు నిలిపివేయాలి





చంద్రుగొండ, మార్చి 23 - ప్రభాతవార్త:

మండలంలోని బెండాలపాడు సమీపంలోని అటవీ ప్రాంతం ఎర్రబోడులో నివసిస్తున్న వలస గిరిజనులు (గొతినతకోయలు)పై అటవీశాఖాధికారులు దాడులు, బెదిరింపులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం, అటవీశాఖ రేంజి కార్యాలయా ల ముందు ధర్నా చేశారు. న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వలస గొత్తికోయలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎన్డీ జిల్లా నాయకుడు ఉమర్ మాట్లాడుతూ... 2001 ముందు నుంచి పోడు భూములు సాగు చేసుకుంటున్న వలస గిరిజనులను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు అటవీశాఖాధికారులు దాడులు చేడయం వారిని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు.వలస గిరిజనులతో పాటు ధర్నా చేసి వినతి పత్రాలను అందించారు. వరికూటి వెంకట్రావ్, కడెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతిని అధికారికంగా జరపాలి



జూలూరుపాడు, మార్చి 23 - ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రరభుత్వాలు అధికారికంగా భగత్‌సింగ్ జయంతిని జరపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్‌సింగ్ వర్ధంతిని ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టు ఏర్పాటు చేయాలని, భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్‌పాషా, కొట్టే నరేష్, చల్లగుండ్ల సతీష్, ఎస్కే ఖాసీంలు పాల్గొన్నారు.





### చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సింగరేణిలో దివ్యాంగులకు రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగాలను కేటాయించాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23 - ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్లలో ఖచ్చితంగా దివ్యాంగులకు వారి రిజర్వేషన్ల ప్రకారం ఉద్యోగాలను కేటాయించాలని నిరుద్యోగుల కోసం ఎక్స్‌టర్నల్ పోస్టులను పెంచాలని, ఇంటర్నల్ పోస్టుల్లో 360 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో మహిళలకు, దివ్యాంగులకు రిజరేఉ్వషన్లు కేటాయించాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. శనివారం డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందించారు. యాజమాన్యం గత వారం రోజుల క్రితం ఇంటర్నల్, ఎక్స్‌టరనల్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అందులో ఇంటర్నల్ అభ్యర్థులకు ఎక్కువ పోస్టులు కేటాయించడం జరిగిందని, దీని వల్ల చదువుకున్న నిరుద్యోగులు చాలా అన్యాయమై పోతారని, అదే విధంగా ఇంటర్నల్ పోస్టుల్లో దివ్యాంగులకు మహిళలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో రిజర్వేషన్లు కల్పించలేదని, ఇది చాలా అన్యాయమని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అదే విధంగా యాజమాన్యం నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎక్స్‌టర్నల్ అభ్యర్థుల కోసం పోస్టుల సంఖ్యను పెంచాలని, కొత్త పోస్టులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చాలని, టెక్నికల్, నాన్ టెక్నికల్ కింద ఇంకా తగిన రంగాల్లో సింగరేణికి అవసరమైన మిగతా పోస్టులను కూడా నోటిపికేసన్‌లో చేర్చాలని కోరారు.

## త్రివేణి స్కూల్‌లో ఎర్త్ అవర్ 2024

లక్ష్మీదేవిపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:



ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 190 దేశాల ప్రజలు పాల్గొనే ఎర్త్ అవర్ సందర్భంగా త్రివేణి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతకాలు సేకరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ప్రపంచ దేశాలన్ని కలిపి ఒకేరోజు చేసే అతిపెద్ద ఉద్యమం ఎర్త్ అవర్ అని, ఇందులో పాల్గొనడం ద్వారా భూతాపాన్ని 2 నుంచి 3 డిగ్రీల ద్వారా తగ్గించుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. ఈరోజు రాత్రి 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ ఉపకరణాలు ఆపి వేసి ఇంట్లో కొవ్వొత్తుల వెలుగులో అందరూ గడపటం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, క్రాంతి, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

చంద్రుగొండ, మార్చి 23 - ప్రభాతవార్త:



మండలంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. భగత్‌సిం గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. యువత భగత్‌సింగ్ బాటలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అబునదల్ రెహమాన్, రాయి రాజా, వెంకటేశ్వర్లు, రాజా, కాంతారావు, రాము పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

# పాల్వంచ మండలాన్ని సమగ్రాభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ అర్బన్, - (ప్రభాతవార్త):
పాల్వంచ మండలాన్ని సమగ్రాభివృద్ధి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని తోగ్గూడెం, జగన్నాథపురం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాల్వంచ మండల సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళిక రచించి ఉన్నామని, త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. తోగ్గూడెం వద్ద మొర్రేడువాగుపై చెక్‌డ్యాం నిర్మించి రైతులకు రెండో పంటకు నీరు అందించే బాధ్యత తనపై



ఉందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తోగ్గూడెం మాజీ సర్పంచ్ బదావత్ శాంతి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు సీపీఐలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా



కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, జర్పుల మోహన్, భూక్యా సక్రు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణపక్వాడ వారోత్సవాలు





పాల్వంచ, మార్చి 23 - (ప్రభాతవార్త):
పోషణ పక్వాడ ముగింపు వారోత్సవాల్లో భాగంగా పాల్వంచ మండలం, లక్ష్మీదేవిపల్లి మండలాలకు సంబంధించిన పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పెద్దమ్మగుడి సమీపంలో ఉన్న సాయి మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. సీడీపీవో రేవతి పాల్గొని గర్భిణీలకు సీమంతాలు చేశారు. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన బలమైన పౌష్టికాహారం గురించి వివరించారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయించి వైవిధ్యత గురించి స్థానికంగా లభించే ఆహారం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా వన్‌స్టాఫ్ సఖీ సెంటర్ కో ఆర్డినేటర్ శుభశ్రీ, మహిళా శక్తి జిల్లా కో ఆర్డినేటర్ రూపా, రెండు మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు వసంత, అనురాధ, రత్నకుమారి, శారద, కవిత, దీప, అశోకకుమారి, అనసూయ, వెంకటరమణ పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా ఉపాధికి విద్యార్థులు, యువకులు పోరాడాలి




కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23 - (ప్రభాతవార్త):
షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాకంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం విద్యార్థులతో మాట్లాడుతూ... 23 ఏళ్ల వయస్సులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దాస్య శృంఖలాల నుంచి భారతదేశం విముక్తి కోసం చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు వారి పోరాట చరిత్రను కనుమరుగు చేసి మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించాలని చూస్తున్న బీజేపీని గద్దె దింపడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. వారి స్ఫూర్తితో సమాజంలో అంతరాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మందా కృష్ణ, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

## బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి



పాల్వంచ అర్బన్, మార్చి 23 - (ప్రభాతవార్త):
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అమరవీరుడు భగత్‌సింగ్ 93వ వర్ధంతిని బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీపాద సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో వక్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతి చిన్న వయస్సుల్లోనే దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిటికెన మునలయ్య, దేవదానం, మంజూర్, శ్రీపాదసత్యనారాయణ, ముర్తుజా, రామచందర్‌లు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలి



పాల్వంచ రూరల్, మార్చి 23 - (ప్రభాతవార్త):
బ్రిటీష్ పరాయి పాలకుల నుంచి భరతమాత విముక్తి కోసం నూనుగు మీసాలతో ఉరికొయ్యని ముద్దాడిన షహీద్ భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. శనివారం స్థాని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురులు 93వ వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రయం కోసం ఈ దేశ ప్రజలను, యువతను ఏకం చేసి స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు తీసుకొని వెళ్లడంలో కీలకపాత్ర పోషించిన భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రకటించకుండా పాలకులు ఆయన పోరాటపటిమను అవమానిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, అజీత్, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, పాషా, రామకృష్ణ, జకరయ్య, సత్యనారాయణ, వీరస్వామిలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23 - (ప్రభాతవార్త):
జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నాల్గవ రోజు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 12,341 మందికి గాను 12,291 మంది హాజరయ్యారు. 50 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 319 మందికి గాను 289 మంది హాజరయ్యారు. 30 మంది గైర్హాజరయ్యారు. డీఈవో 6 సెంటర్లు, ప్లైయింగ్ స్క్వాడ్ 28 సెంటర్లను సందర్శించారు.

## రేపు అఖిలపక్షం, వర్తకసంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

ములకలపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త) :
ములకలపల్లి సాయిబాబా ఆలయం ప్రాంగణంలో అఖిలపక్షం, వర్తకసంఘం బాధ్యులు సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం, వర్తకసంఘం బాధ్యులు మండల కేంద్రంలో సైడ్‌డ్రైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు, 33/11 కేవీ కరెంటు లైన్ షిఫ్టింగ్, లైను మార్పు చేసి కరెంటు మార్పు చేయకుండా రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ వల్ల ఏంలాభం అనే దానిపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవచూపి నిధులు మంజూరు చేయాలని చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు బాధ్యులు తెలిపారు.

## భగత్‌సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం



ములకలపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త) :
పీవైఎల్, పీడీఎస్‌యూ, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్‌ల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని శనివారం మండల పరిధిలోని తిమ్మంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్, పీవైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, పీవైఎల్ డివిజన్ కార్యదర్శి కొర్సా రామకృష్ణలు భగత్‌సింగ్ విగ్రహంతో పాటు వివిధ దేశనాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొడుతున్నారని, యువతరాన్ని గంజాయి, డ్రగ్స్ మత్తులో బానిసలను చేస్తున్నారని మండిపడ్డారు. నేటియువతరం ఆనాటి దేశనాయకుల బాటలో పయనిస్తే దేశభవిష్యత్తను కాపాడుకోవచ్చని ఇది వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం ముకేష్, నూపా సరోజిని, నకిరికంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, మండల నాయకులు పుష్పాల నాగేశ్వరరావు, ఊటుకూరు జోగానందం, మక్కా వెంకన్న, మడకం రాజు, ఇర్పా జయమ్మ, వీరాస్వామి, సోయం రాములమ్మ, లాలమ్మ, సుబ్బలక్ష్మి, కారం నాగలక్ష్మి, వెలకం వెంకటేష్ పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో టాస్క్ అవగాహన సదస్సు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 23 - (ప్రభాతవార్త):
స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. నందిని ఫౌండేషన్ ట్రైనర్ జీవన్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు ప్రొఫెషనల్ ఎథిక్స్, ఎఫెక్టివ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలలో ఎలా ప్రిపేర్ కావాలనే విషయాలను వివరించారు. ప్రిన్సిపాల్ శారద, టాస్క్ కో ఆర్డినేటర్ ఆశాజ్యోతి, సభ్యులు సునీత పాల్గొన్నారు.



# మొదలైన భగీరథ.. కష్టాలు

**వరుస లీకేజీలతో అవస్థలు**
**ముంచుకొస్తున్న మంచినీటి ఎద్దడి**
**చేతి పంపులు బాగుచేస్తున్న అధికారులు**

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-

తాగునీటి కరువు తరుముకొస్తున్న వేళ భగీరథ కష్టాలు మొదలయ్యాయి.ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటుతుండగా మరో పక్క మిషన్ భగీరథ పైపుల వరస లీకేజీలు కలవరపెడుతున్నాయి.వెరసి ఈవేసవిలో కొన్ని ప్రాంతాల్లో దాహార్తి తీర్చే దారి లేక అధికారులు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయక తప్పడం లేదు.ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని పాత చేతిపంపులన్నింటిని బాగుచేసే పనిలో అధికారులు బిజీ అయ్యారు.మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీల వ్యవహారంపై ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

జిల్లాలోని పలు మండలాల్లో మంచినీటి కరువు తరుముకొస్తోంది.మిషన్ భగీరథ పైపులు వరస లీకేజీలు నీటి సరఫరాలో తీవ్రమైన అంతరాయాన్ని కలిగిస్తున్నాయి.ప్రధానంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో మెయిన్‌పైప్‌లైన్ తరచూ లీక్ కావడంతో రోజుల తరబడి ఆయా మండలాల్లోని పలు గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిచిపోతుంది. తల్లాడ మండలంలోని 12గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా తరచూ నిలిచిపోవడంతో ఆయా గ్రామ ప్రజలు స్థానిక పంచాయతీల పరిధిలో ఉన్న మంచినీటి సరఫరా వ్యవస్థలపైనే ఆధారపడుతున్నారు.అదే విధంగా సత్తుపల్లి మండలంలోని గంగారం, గ్రామాలతో పాటు పెనుబల్లి మండలంలోని పలు గ్రామాలు వేంసూరు మండలంలోని పలు గ్రామాలు మిషన్ భగీరథ పైప్ లీకేజీ వల్ల నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఖమ్మం నగరంలో కూడా కొన్ని డివిజన్లలో లీకేజీ వల్ల మంచినీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది.కొణిజర్ల మండల పరిధిలో కూడా తీవ్ర మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు.మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీ వ్యవహారంపై ఇటీవల సత్తుపల్లిలో అధికారులతో సమీక్ష నిర్వహించే సందర్భంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం అసహనాన్ని వ్యక్తం చేశారు.

**... భగీరథ బాధ్యత పంచాయతీలకు అప్పగింత-**

ఇదిలా ఉంటే మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా స్థానిక పంచాయతీల ఓవర్‌హెడ్ ట్యాంకుల నుండి నీటిని నింపి స్థానికంగా ఆయా గ్రామాల్లో నీటి సరఫరా బాధ్యతను గ్రామ పంచాయతీలకు దాఖలు పరిచింది.దీంతో మెయిన్ లైన్ల వల్ల తప్ప గ్రామ పరిధిలో లీకేజీలు ఏర్పడిన వాటిని రిపేరు చేయించే బాధ్యత గ్రామ పంచాయతీలు భరించాల్సి రావడంతో ఆర్థిక ఇబ్బందులు కూడా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.పంచాయతీల్లో ఇప్పటికే రెండు నెలలుగా వీధిలైట్ల బిల్లులు కూడా పూర్తిగా చెల్లించే పరిస్థితి లేదు. గ్రామ పంచాయతీల ట్రాక్టర్ల ఈఎంఐ కిస్తులు కూడా 12 ట్రాక్టర్లకు కట్టే పరిస్థితులు లేవని పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు.గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథకు సంబంధించిన నిధులు కూడా పూర్తిగా రాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నిధులు మాత్రమే విడుదల చేసే నిధులను చెల్లిస్తున్నట్టు ఆ శాఖలోని కొందరు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో ప్రస్తుతం పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి.ఒక్కొక్క అధికారికి 5,6పంచాయతీలకుఇంచార్జీలుగా ఉండడంవలనవారి పాలనను నడిపిస్తున్నారు.

**-స్థానిక నీటి సరఫరాపై దృష్టి పెట్టిన అధికారులు-**

ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటి పోవడం చెరువులు కుంటల్లో నీళ్లు కూడా ఇంకిపోవడంతో ఇప్పటికే జిల్లాలో ఉన్న అనేక బోర్లు ఎండిపోయాయి.స్థానికంగా గ్రామ పంచాయతీల పరిధిలో ఇదివరకే ఉన్న వాటర్ స్కీముల ద్వారా సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు దెబ్బతిన్న వంపులను మూలనపడ్డ వంపులను బాగుచేసే పనిలో నిమగ్నమయ్యారు.జిల్లా వ్యాప్తంగా 955 గ్రామాల్లో 1972 తాగు నీటి సరఫరాకు సంబంధించి బోర్లు ఉన్నాయి.వాటిలో 1627 మాత్రమే పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి.కాగా మరో 345 బోరుబావులు రిపేర్‌లలో ఉన్నాయి.కాగా 331 బోర్‌బావులు పూర్తిగా శిథిలమయ్యాయి. పైన చెప్పిన బోర్లన్నీ స్థానికంగా పంచాయితీలలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులను నీరు అందించే బోరు బావులుగా ఉన్నాయి.

**- మళ్లీ చేతిపంపులపై ఆధారపడుతున్న పలు గ్రామాలు-**

జిల్లా వ్యాప్తంగా మొత్తం 10500ఐ చేతిపంపులు కలిగిన బోర్లు ఉన్నాయి. వాటిలో 919 చేతిపంపులున్న బోర్లు వాడకపోవడం వల్ల పూర్తిగా పనికిరాకుండా పోయాయి. కాగా జిల్లా వ్యాప్తంగా 7199 చేతిపంపులు కలిగిన బోరుబావులు పనిచేస్తున్నాయి చెడిపోయిన చేతిపంపులను యుద్ధ ప్రాతిపదికన అధికారులు బాగుచేసే పనిలో నిమగ్నమయ్యారు.మొత్తంమీద వర్షాబావ పరిస్థితుల వల్ల ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాల అడుగంటి పోవడంతో మంచినీటి అవసరాల కోసం కూడా జిల్లాలోని చెరువులు కుంటలు నింపుకునే అవకాశం లేకపోవడంతో ఇప్పటికే అనేక గ్రామాల్లో మంచినీటి ఎద్దడి సూచనలు కనిపిస్తున్నాయి.ఇప్పటి వరకు సాగర్ నుంచి మంచినీటి అవసరాల కోసం కూడా నీటిని విడుదల చేయలేదు.అయితే వేసవికాలం మే ఏప్రిల్ మే నెలలో మరింత ఎండలు వడగాడుపులు ప్రభావంతో భూగర్భజలాలు మరింత ఇంకిపోయి అనేక బావులు బోరుబావులు ఎండిపోయే అవకాశం ఉంది.మంచినీటి అవసరం పెద్ద ఎత్తున ఉండటం వల్ల సాగర్ జలాలను ఇప్పటికే విడుదల చేయాల్సి ఉన్నప్పటికి చేయకుండా ఆపినట్లు తెలుస్తోంది కాగా వచ్చే నెలలో ఖచ్చితంగా నీరు విడుదల చేయాల్సి ఉంటుంది.నీటిని మరింత పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉండడంతో మిషన్ భగీరద మీదనే పూర్తిగా ఆధారపడకుండా గ్రామీణ వ్యవస్థలో ఇంతకుముందే ఉన్నటువంటి సోర్స్‌ద్వారా నీటిని పునరుద్దరిం చుకొని సరఫరా చేసే పనిలో అధికారులు ఇప్పటికే నిమగ్న మయ్యారు. దాదాపు గడిచిన 10 ఏళ్లలో కనిపించని మంచి నీటి ట్యాం కులు బజార్ల వెంట ట్రాక్టర్లపై తిరిగి ప్రజలకు నీటిని సరఫరా చేసే దృశ్యాలు ఇప్పటికే అక్కడక్కడ కనిపిస్తు న్నాయి. వచ్చే రెండు నెలల్లో నీటి ఎద్దడి పరిస్థితి ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే అధికా రులు మంచినీటి ఎద్దడిని ఎదు ర్కొనేందుకు ప్రత్యేక ప్రణా ళికలను రూపొం దించి చర్యలకు శ్రీకారం చుట్టారు.







# ఆహా.. ఏమి రుచి

## హలీమ్‌కు గులామ్

ఖమ్మంకల్చరల్, మార్చి22,ప్రభాతవార్త:-

**ఆహా ఏమి రుచి...తినరా మైమరిచి అన్నాడో సినీకవి.కానీ నేడు ఆహా హలీమ్ రుచి... తినరా మైమరిచిపోయే విధంగా మారింది రంజాన్ మాసం వచ్చిందంటే హలీమ్ లాగించాల్సిందే... ఒకప్పుడు రాజదానికే ఈ అరబ్బీ వంటకం నేడు జిల్లా కేంద్రానికి కూడా విస్తరించి కమ్మని రుచి సైతం కట్టిపడేస్తోంది. కేవలం ముస్లిం సోదరులనే కాదు అన్ని వర్గాలను ఆకట్టుకుంటోంది.రంజాన్ ప్రత్యేక వంటకం హలీమ్, దీన్ని దాసులు ఎంతో ఇష్టంగా లొట్టలేసుకుంటూ అరగిస్తున్నారు. ధరలు సామాన్యునికి అందుబాటులో ఉంటుండడంతో ప్రతి ఒక్కరూ హలీమ్ లాగించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు...**

రంజాన్ నెలలో హైద్రాబాద్‌కు వేళ్లి హలీమ్ తిన్నావా...?అనడుగుతారు ఎవరైనా అంతగా ప్రసిద్ధి చెందినది.ఖమ్మంనగరంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉండే ఖిల్లా, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, కస్బాబజార్, వైరారోడ్డు, రైల్వేస్టేషన్ దగ్గరలో బొమ్మన సెంటర్లలో రంజాన్ మాసపు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి జిల్లా వాసులకు అందిస్తున్నారు. బహురుచిగా ఉండే ఈ అరబ్బీ మాంసాహార వంటకాన్ని అందరూ ఇష్టంగా అరగిస్తున్నారు.రంజాన్ వచ్చిందంటే హలీమ్ ఘుమ ఘుమల కోసం ప్రజలు వెతుకుతుంటారన డంలో అతిశ యోక్తి లేదు.ఎందుకంటే ఏడాది మొత్తం మీద ఒక్క రం జాన్ నెలలో మాత్రమే హలీమ్ అందుబాటులో ఉం టుంది. పగలంతా ఉపవాసాలు ఉండే ముస్లీం సోదరులు దీక్ష విరమిం చాక తక్షణ శక్తి సామర్ధ్యం కోసం హలీమ్‌ను స్వీ కరిస్తారు. రంజాన్ నెలలో మాత్రమే లభించే హలీమ్ తినడానికి ముస్లింలే కాదు ఎవ్వరైనా ఇష్టపడతారు. ఇతర ప్రాంతాల నుంచి చెఫ్‌లను పిలిపించి ఈ వంట కాన్నివినియోగదారులకుఅందజేస్తు న్నారు.

**హలీమ్ విశిష్టత :** వందేండ్ల క్రితం నిజాం రాజు సౌదీ అరబ్ దేశాల నుంచి వ్యక్తిగత భద్రతకు రక్షక భటులను తెప్పించుకునేవారు వారికి ప్రత్యేకమైన ఆహారాన్ని తయారు చేయడానికి వంట మనుషులు కూడా సౌదీ నుంచి వచ్చేవారు.సైనికులు ఎక్కువసేపు ఆహారం లేకున్నా శక్తితో ఉండేందుకు తినగానే త్వరగా జీర్ణమై శక్తిని అందించేందుకు గోదాముల, నెయ్యి, మాంసం, పప్పు దాన్యాలతో మెత్తగా ముద్ద చేసిన పదార్ధాన్ని తయారుచేసేవారు. దాన్ని అప్పట్లో హరీస్‌గా పిలిచేవారు. హలీమ్ రుచుల పరంగానే కాకుండా శక్తి పరంగానూ ఎంతో ప్రాము ఖ్యత ఉందని నిపుణులు చెబుతున్నారు.

**ఉపవాసదీక్షలకు ఉపయోగం :** ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో తెల్లవారు జామున నుంచి సాయంత్రం 6.30వరకు ఉపవాస్ దీక్షలో ఉంటారు.ఆ సమ యంలో ఆహారంతో పాటు ఎలాంటి ద్రవాలను తీసుకోరు. ఉపవాసదీక్ష ముగించేసరికి శరీరానికి తగిన శక్తి అవసరం సాధారణంఆ డ్రైఫూట్‌తో ఉపవాసం విరమించిన పిదప తీసుకునే ఆహారంలో హలీముకు ప్రాదాన్యత హలీంతో పాటు తేలికగా జీర్ణమైపోయే గుణం ఉండటమే దీనికి కారణం.ముస్లింలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు సామాన్యులకు సైతం లభిస్తుం డడంతో జిల్లా వాసులు మరింత ఆసక్తి కనబరు స్తున్నారు. తయారీ ఇలా హలీంకు ఆ రుచి దినుసులా వల్లనే వస్తుంది ఇది ఒకటి రెండు గంటల్లో వంటకం కాదు దీనికోసం పది నుంచి 12గంటల పాటు శ్రమిం చాల్సి ఉంటుంది. తొలుత మెత్తటి మాంసాన్ని ఎముకల నుంచి వేరు చేస్తారు.ప్రధానంగా మాంసంతో పాటు గోదాముల యాలకులు, దాల్చి నచెక్క, సాజీర, మిరియాలు తోక మిరియాలు రోజు పూరేకుల లవంగాలతోపాటు నెయ్యిని వినియోగిస్తారు. పచ్చి శనగపప్పు, కంది పెసరపప్పులను బాగా వేయించి వీటితో ఉడికిస్తారు. పొడవాటి చెక్క తెడ్డుతో బ్రష్ చేస్తారు. తయారైన హలీమ్‌కు గులాములవుతూ పుష్టిగా అరగిస్తారు అందుబాటు ధరలో 100 రూపా యల నుండి ఫ్యామిలీ ప్యాకింగ్‌ల వరకు వివిధ రేట్లలో విక్రయిస్తున్నారు.

# దివ్య భద్రాద్రి కోసం !

(మొదటి పేజీ తరువాయి..)

సంచరించిన పుణ్యనేల. ఎంతో చారిత్రక నేపథ్యాన్ని సంతరించుకున్న ఈ పుణ్యక్షేత్ర ప్రగతిపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కసరత్తులు జరిగాయి. చిన్నజీయర్ స్వామి, ఆర్కిటెక్ట్ ఆనందసాయిల ఆధ్వర్యంలో ప్రగతి నమూనాలు కూడా తయారయ్యాయి. ఆనాడు మంత్రి తుమ్మల ఈ వ్యవహారంలో కీలకభూమిక పోషించారు. ఇక సుందర భద్రాద్రి జరిగి తీరుతుందన్న ఆఖరి క్షణంలో ఎందుకో .. ఏమో కానీ .. ఈ అంశం అటకెక్కింది. దీనిపై ప్రతిపక్షాలు ఎన్నికల సమయంలో రాద్ధాంతమే చేశాయి. అయినా ఏ మాత్రం ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడం, ఇటీవల భద్రాచలం వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రుల నోట దివ్యభద్రాద్రి అంశం వెలుగు చూడడం చోటు చేసుకుంది. ఆలయ ప్రగతికి తాము సిద్ధం అంటూ ప్రభుత్వ పెద్దలు ప్రకటించడం ఆ తరువాత చకచకగా అడుగులు ముందుకు పడడం రామభక్తుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోతుంది. గత కొద్ది రోజులుగా ఆలయ అభివృద్ధికి సంబంధించి ముందుగా స్థల సేకరణ అంశంపై అధికారులు కసరత్తులు చేస్తున్నారు. ఈ మేరకు సర్వే కూడా జరిగింది. ఆలయానికి నాలుగు దిక్కులా ఉన్న 48 ఇండ్లను తొలగించాల్సి వస్తుందని ఎకరంన్నర స్థలం అవసరం పడుతుందని అధికారులు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఇంకా ముందుకు వెళ్ళామంటే ఈ లోగా ఎలక్షన్ అమలులోకి రావడంతో ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి ముందడుగుకు కాస్త బ్రేక్ పడినట్లు తెలిసింది. అయితే ఆలయ అభివృద్ధికి ప్రధానమైన సమస్య భూ సమస్యనే. 48 ఇండ్లను తొలగించాలంటే ముందుగా వారి అంగీకారం అవసరం. వారికి ఏ రకమైనటువంటి ప్యాకేజీ ఇస్తారన్నది ప్రధాన సమస్య. వారికి అనువైన చోట స్థలం చూపించాల్సి ఉంది. ఇండ్లకు స్థలాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. వారి పూర్తి అంగీకారంతోనే ఇండ్లను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వ పెద్దలు సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసినట్లు సమాచారం. వారు సంతృప్తిగా అక్కడి నుంచి వెళ్ళేలా చర్యలు ఉండాలే కానీ, వారిని ఇబ్బంది పెట్టకూడదని ప్రభుత్వ పెద్దలు విన్నవించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వీరికి నష్టపరిహారం ఎంత చెల్లిస్తారు ...? ఎక్కడ వీరికి అనువైన స్థలం కేటాయిస్తారన్న దానిపై కూడా పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం. జూన్ మొదటి వారంలో ఎలక్షన్ కోడ్ ముగియనున్న నేపథ్యంలో ఆ తరువాతనే సుందరభద్రాద్రి అంశం మళ్ళీ తెరపైకి వస్తుందని ప్రచారం జరుగుతోంది.

**-రామాలయం ప్రగతికి మాస్టర్ ప్లాన్**

దివ్యభద్రాద్రికై రామాలయం రెండవ ప్రాకారం చేపట్టాల్సి ఉంది. మాఢవీధులను కూడా విస్తరించాల్సి ఉంది. రామాలయం నుంచి నర్సింహాస్వామి ఆలయం వరకు ఫుట్‌వే బ్రిడ్జి నిర్మాణం ఉంటుందని ప్రచారం జరుగుతున్నప్పటికి అది సాధ్యం కాకపోవచ్చునని తెలుస్తోంది. గతంలో ఉన్న మాస్టర్ ప్లాన్‌లో ఈ అంశం ఉన్న మాట వాస్తవమే. ఆలయ సమీపంలో పుష్కరిణి నిర్మాణం కూడా చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతానికి భక్త రామదాసు వారు కట్టించిన రామాలయాన్ని యధాతథంగా ఉంచి రెండవ ప్రాకారం నిర్మాణం చేసి ఆ ప్రాకారంలోనే అన్ని వైదిక కార్యక్రమాలు, ఇతరాత్ర సేవలు నిర్వహిస్తారని తెలుస్తోంది. రామాలయం తూర్పు, దక్షిణం వైపు మాత్రమే ఇండ్లు తొలగింపుకు గురవుతాయి. పడమర,ఉత్తరం వైపు దేవస్థానం భూమి చాలినంతగానే ఉంది. గత మాస్టర్ ప్లాన్‌ను యధాతథంగా అమలు చేస్తారా .. తిరిగి మార్పులు, చేర్పులతో ఇంకో మాస్టర్ ప్లాన్‌ను తెరపైకి తెస్తారా అన్నది తెరపైకి చూడాల్సి ఉంది. గతంలో త్రిదండి చిన్నజీయర్‌స్వామి, ఆర్కిటెక్ట్ ఆనందసాయిలు రూపొందించిన నమూనాను గత ప్రభుత్వం పరిశీలించింది. ఈ సారి వీరి స్థానంలో ఇంకెవరినైనా నియమించి ముందుకు వెళ్తుందా ప్రభుత్వం అన్నది వేచి చూడాల్సి ఉంది. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సుందర భద్రాద్రి ప్రగతికి అడుగులు పడుతున్న నేపథ్యంలో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# రైతు వేదికలకు మహర్ధశ

**" రైతు నేస్తం" పేరుతో రాష్ట్ర స్థాయిలో అనుసందానం**
**ఉగాది తరువాత దశలవారీగా అన్ని వేధికల్లో ప్రోగ్రాంలు**

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**

రైతుల శ్రేయస్సు కోసం అని గత ప్రభ్వుం నిర్మించిన రైతు వేధికలు 2 సంవత్సరాల నుండి నిరిపయోగంగా పడి ఉండటాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ లక్ష్యం కోసం ఆ వేధికలు నిర్మించారో ఆ లక్ష్యం నెరవేర డానికి దృష్టి కేంద్రీకరించింది. ఇటీ వల సత్తుపల్లిలో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ గిడ్డం గులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ రైతే వేధికలు వృధాగా ఉండటాన్ని గమనించి వీటిని రైతులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర స్థాయిలో ఈ వే ది. క ల న ం అనుసంధానం చేసి రైతు పంటల సాగుపై శాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులతో నేరుగా మాట్లాడేందుకు స్క్రీన్‌ల ఏర్పాటుకు సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల సూచించడం జరిగింది. జిల్లాలో డివిజన్ స్థాయిలో ఒక రైతు వేధికను తీసుకొని రైతు నేస్తం అనే నామకరణంతో వారంలో ప్రతి మంగళవారం క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులను సమీకరించి హైదబాదు నుండి నేరుగా రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వడం ప్రారంభించారు.

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం, కొర్లగూడెం రైతు వేధికను ఎంపిక చేయగా, ఈ వేధికలో ఇప్పటికే రెండు వారాల నుండి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశా మేరకు వ్యవసాయ శాఖ అధికారులు రైతు నేస్తం పేరుతో ఒక స్క్రీన్ ఏర్పాటు చేసి నేరుగా హైదరాబాదుకు అనుసంధానం చేయడంతో రైతులకు పలు పంటల సాగు, వాటి సోకే తెగుళ్ల, నివారణ చర్యలు తదితర వాటి గురించి శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరిస్తున్నారు. కోట్లాది రూపాయల నిధులతో వెచ్చించి నిర్మించిన ఈ రైతు వేధికలకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ఇప్పటి వరకు నిరుపయోగంగా ఉన్న ఈ వేధికలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు వీటికి మహర్దశ పట్టనుంది.

**జిల్లాలో 129 వేధికల్లో రైతు నేస్తం :-**

ప్రతి 5 వేల0బ ఎకరాలకు ఒక రైతు వేధికను రూ. 22 లక్షలతో నిర్మించగా, వీటిలో ఈజిఎస్ ద్వారా రూ. 12 లక్షలు, వ్యవసాయశాఖ ద్వారా రూ. 10 లక్షల చొప్పున నిధులతో ఖమ్మం జిల్లాలోని 21 మండలాల్లో 129 రైతు వేధికలను గడిచిన ప్రభుత్వం నిర్మించడం జరిగింది. ప్రతి మండలానికి 4 నాలుగు లేదా, 6 చొప్పున ఈ రైతు వేధికలను నిర్మించగా, వీటిలో ఒక మీటింగ్ హాల్, ఏఈవో గది, రైతు అ ధ్యక్షుడి గది, మైక్ సెట్‌తో 100 మంది రైతులు సమావేశాలకు హాజరయ్యే విధంగా నిర్మించారు. ఏ లక్ష్యం కోసం అయితే ఈ వేధికలు నాటి ప్రభుత్వం నిర్మించిందో ఆ లక్ష్యం నెరవేరకుండా ఉందని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. ఈ రైతు వేధికలను ఉపయోగంలోకి తీసుకురావాలని ముందుగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసి రైతు నేస్తం పేరుతో ఆ వేధికను ఎంపిక చేసి హైదరాబాదుకు అనుసందానం చేసి వీడియోల ద్వారా శాస్త్రవేత్తులు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరైన రైతులకు వివిధ పంటల సాగు,వాటికి సోకే తెగుళ్ల, నివారణ చర్యలు గురించి వివరించడం జరుగుతుంది. అనుమానాలు ఉంటే వెంటనే రైతులు నివృత్తి చేసుకునే విధంగా ఏర్పాటు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ రైతు నేస్తం అనే పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటం వల్ల ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం డివిజన్‌కు ఒకటి చొప్పున కొనసాగుతున్న ఈ విధానాన్ని దశల వారిగా అన్ని రైతు వేధికల్లో ఏర్పాటు చేయడానికి వ్యవసాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వారంలో ఒక మంగళవారం ఈ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సమావేశాలకు హాజరవడంతో శాస్త్ర వేత్తలు నేరుగా హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివిధ పంటల సాగుపై ఆధునిక టెక్నాలజీ విధానాల గురించి వివరించనున్నారు. ఈ విదానం తెలుగు సంవత్సరాది ఉగాది నుండి దశల వారిగా అన్ని రైతు వేధికలకు విస్తరించేందుకు వ్యవసాయశాఖ అ ధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విధానం వల్ల రైతులకు పంటల సాగుపై మరియు వాటికి సోకే తెగుళ్ల నివాంణపై తెలుసుకోవడానికి వీలు పడుతుందని రైతులు ఆనందం వక్తం చేస్తున్నారు.



# వేడుకగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

**హాజరైన మేయర్ నీరజ,ఫెమా కన్వీనర్ మువ్వా,ట్రస్మా కాంతారావు**
**ఆకట్టుకున్న అయోధ్య రామాలయ ప్రతిష్ఠ నృత్యరూపకం**
**హోరెత్తించిన విద్యార్థుల నృత్యాలు**

**కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త:-**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 12వ వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్‌హాల్లో శని వారం రాత్రి వేడుకగా జరిగింది. తొలుత నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు, కృష్ణ చైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యార్దులను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతికం,ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో పర్వదినాల నిర్వహణ, మహనీయుల ఉత్సవాలు ఒలంపియాడ్ పోటి పరీక్షల్లో విద్యార్దులను నిరంతరం ప్రోత్సహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో పాఠశాలను ఆధునిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.ముఖ్య అతిదిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ విద్యార్దులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు.తల్లిదండ్రులకు పాఠశాలకు గౌరవాన్ని ఇనుముడింప చేయాలని వివరించారు.చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకునే పరిమితం చేయకుండా అన్ని అంశాలలో ప్రోత్సహించాలని కోరారు.సెల్‌ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచి సహజమైన ఆటలో పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా శారీరకంగా,మానసికంగా పిల్లలు ఉత్సాహంగా ఎదుగుతారని తెలిపారు.ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్దులను అన్ని రంగాలలో నైపుణ్యాలు పెరిగేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు.తల్లిదండ్రులు ఈ పాఠశాలకు తమ సంపూర్ణ సహకారాన్ని ఇకముందు కూడా అందించి పాఠశాల యాజమాన్యానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు, విద్యావేత్త నాగ ప్రవీణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభలో ఇన్‌స్పైర్ సైన్స్ ఎక్స్పో,క్రీడా పోటీలు, పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్దులకు అతిధులు బహుమతులు అందించారు.అదే విధంగా తల్లిదండ్రులకు గ్రాండ్ పేరెంట్స్‌కు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.సభానంతరం అయోధ్య రామాలయం ప్రతిష్టాపన ఉత్సవ నృత్యరూపకం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.జానపద, గిరిజన సాం ప్రదాయ పాశ్యాత్య నృత్యాలు అందరినీ హుషారెత్తించాయి.ఈ వార్షికోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, సుకన్యలు పర్యవేక్షించారు.








మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక,
అశ్వాపురం, కరకగూడెం

# బీటీపీఎస్‌లో భద్రతా వారోత్సవాలు ముగింపు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23 :

భద్రాద్రి పవర్ ప్లాంట్(బీటీపీఎస్)లో భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్(హైదరాబాద్) బి.రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీటీపీఎస్‌లో అమలు అవుతున్న భద్రతా ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రత అనేది ఉద్యోగుల జీవన విధానం కావాలని సూచించారు. అనంతరం బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతకు సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. జీరో యాక్సిడెంట్ లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. అనంతరం భద్రత వారోత్సవాల




ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, కార్టూన్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సేఫ్టీ డీఈ ఆనంద ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ఎస్ఈలు ఎస్వీ రమణమూర్తి, పార్వతి, రమేష్‌బాబు, బాబురావు, డీఎస్పీ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్‌లో హోలీ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23 :



మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ హైస్కూల్ నందు శనివారం ముందస్తు హోలీ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఒకరికొకరు రంగులు జల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ హోలీ రంగుల పండుగ అన్నారు. ఈ పండుగను భారతదేశంలోనే కాకా నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరుపుకుంటారని అన్నారు. పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లలో డోల్ జాతర అని అంటారని అన్నారు. ప్రతి సంవత్సరం వసంతమాసంలో వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల నియామకంపై అపోహాలు తొలగించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23 :



ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల నియామకంపై అపోహాలు తొలగించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీఎం జె.వెంగల్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మిడిదొడ్ల నాగేశ్వరరావు, మంగీలాల్, విద్యాసాగర్, సాంబశివరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హోలీ సంబురాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23 :



మణుగూరు ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో ముందస్తుగా విద్యార్థులు, అద్యాపకులు హోలీ సంబురాలు శనివారం జరుపుకున్నారు. అందరూ ఆనందంతో రంగులు జల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ



కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అద్యాపకులు అనురాధ, భాస్కర్ రావు, రమేష్ బాబు, సాంబమూర్తి, సతీష్, నరేష్, స్రవంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన టీజేఎస్ నాయకులు

అశ్వాపురం,మార్చి 23,ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమ రధసారధి టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను జిల్లా టీజేఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి బూర్గంపాడు మండల అధ్యక్షుడు మూల నాగిరెడ్డి మహిళా విభాగం నాయకురాలు కేశవభట్ల లక్ష్మి శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలుసమస్యల గురించి ప్రస్తావించి పార్టీ బలోపేతం కోసం అనుసరించాల్సిన విధానాలపూ చర్చించారు. సానుకూలంగా స్పందించిన కోదండరామ్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం లక్ష్మి కుమారుడి వివాహానికి హాజరు కావాలని శుభలేఖ అందజేసినట్లు తెలిపారు.

## పేద ముస్లింలను విస్మరించిన కాంగ్రెస్

కరకగూడెం,ప్రభాతవార్త:



ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసంలో పేద ముస్లింలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నదని బీఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యులు షేక్ సోందుపాషా ఆరోపించారు. కరకగూడెం మండల కేంద్రం లోని జామా మస్జిద్ నందు ఆయన ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రంజాన్ మాసం ప్రారంభం నుంచి పేద ముస్లింలను ఆదరిస్తూ రంజాన్ కానుకలు, పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని కాపాడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రంజాన్ మాసం ప్రారంభమైన ఇంత వరకు ముస్లింలకు రంజాన్ కానుక, ఇఫ్తార్ విందుకు సంభందించిన ఊసేలేదని ఎద్దేవ చేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో అన్నిమతాలను గౌరవించేవారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాదిగలకు న్యాయం చేయాలి

అశ్వాపురం,మార్చి 23,ప్రభాతవార్త.

త్వరలో జరుగనున్న పార్లమెంటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ న్యాయం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని గత మూడుసంవత్సరాలుగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కృషిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు ఉన్నత విద్యావంతుడు డాక్టర్ పిడమర్తి రవికి కంటోన్మెంట్ సీటు ఇవ్వాలని, వరంగల్ పార్లమెంటు సీటును మాదిగలకు



కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో మాదిగల కన్నా తక్కువ వున్న మాల సోదరులకు నాగర్‌కర్నూల్ పెద్దపల్లి పార్లమెంటు సీట్లు కేటాయించి వారికి పెద్దపీట వేసిందని రాబోయే ఎన్నికలలో దళిత సంఘాలు డాక్టర్ పిడమర్తికే మద్దతు తెలుపుతున్నందున కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.

# బీజేపీకి లబ్ధిచేసేందుకు రేగా అవాకు చవాకులు

-కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పరుగులు

-పినపాక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23 :

బీజేపీకి లబ్ధిచేకూర్చేందుకు పినపాక మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అవాకులు చవాకులు పేలుతున్నారని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం గ్రాండ్ రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు అమలు విజయవంతంగా కొనసాగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి రెండు సార్లు శాసన సభ్యులుగా గెలిచిన కాంతారావు అహంకారంగా మాట్లాడటం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజకీయ



భిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు పెట్టుకో వాలన్నారు. పాయం శాసన సభ్యులుగా గెలిచిన 100 రోజుల్లో రూ.10 కోట్లుతో బయ్యారం క్రాస్ రోడ్డు నుండి మొండికుంట వరకు రోడ్డు వేయించారని అన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, బీరం సుధాకర్‌రెడ్డి, భువనగిరి శివసైదులు, పాలమూరి రాజు, సామా శ్రీనివాసరెడ్డి, గాండ్ల సురేష్, పెనుగొండ సాంబశివరావు, దొబ్బల వెంకటప్పయ్య, సుబ్బారెడ్డి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీపరులకు బిఆర్ఎస్‌లో చోటు లేదు : సీతారామ్‌నాయక్

- మరొక్కసారి అవకాశం ఇస్తే

## అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం



ఇల్లందు,అర్బన్‌మార్చి, ప్రభాతవార్త23:

తెలంగాణ ఉద్యయమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు బిఆర్ఎస్‌లో చోటు లేదని తెలంగాణ ద్రోహులు,దోపిడిదారులకు మాత్రమే పదవులు,బాధ్యతలు ఇస్తారని బిజేపి మహబుబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆజ్మీరా సీతారామ్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.బిజేపి ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,తెలంగాణ సాధన కోసం అనేక పోరాటాలు చేసి జైలుకు సైతం వెళ్ళానన్నారు.ఇలాంటి నాకురెండు దఫాలు బిఆర్ఎస్ పార్టీ టికేట్ కేటాయించకుండ వంఛన చేసిందన్నారు.ఇదిఇలాంటే తెలంగాణలో బిజేపికి ప్రత్యమ్నయ పార్టీ అంటు ఏది లేదన్నారు.దేశ మొత్తం బిజేపి,ప్రధాని మోదీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటుందన్నారు.ఆవినీతి రహిత,కుటుంబం రహిత పాలన ఏదైన ఉంది అంటే అది ఒక బిజేపి పార్టీకే చెందుతుందన్నారు.తెలంగాణలో మరల దోపిడి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని త్వరలో వీరి సంగతి కూడ బట్టబయలు కానుందన్నారు.50 ఏళ్ళకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ దేశాన్ని స్కాములు దోపిడిలతో నింపిందన్నారు.వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీల పాలన సైతం ప్రజలకునచ్చక బిజేపి కోసం ఎదురుచుస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అబివృద్ధికి బిజేపి చేసిన కృషిని ప్రజలు గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి బిజేపినిఅధికారంలో తీసుకోని వచ్చేందుకు సహకరించాలన్నారు. ఇదిఇలా ఉంటే తాను గతంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా 2014లో మహబుబాద్ ఎపీగా గెలిచి బిజేపితోపోరాడి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.నేడు ఆదే పార్టీ నుంచి పోటీ చేస్తున్నందున నన్ను గెలిపిస్తే అధికార బిజేపి పార్టీ ఎంపిగా మహబుబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అద్దంలా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ సమావేశంలో బిజేపి ఇల్లందు నియోజకవర్గ కోర్డినేటర్ బాలగాని గోపి,

వెంకటసాయి,శ్రీనివాస్‌రెడ్డి,సతీష్,నాగరాజు,సంజీవ్‌రెడ్డి,రామ్‌చందర్,శ్రీను,నరేష్,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్,సుఖ్‌దేవ్ రాజగురువుల వర్ధంతి జయంతిలను అధికారికంగా జరపాలి





ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త23:

దేశస్వాతంత్రం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగ వదిలివేసిన భగత్‌సింగ్,సుఖ్‌దేవ్ రాజగురువుల వర్థంతి జయంతిలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఅధికారికంగ జరపాలని సీపీఐ నాయకుడు ఇల్లందు ఏఐటీయుసీ అనుబంధ కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యాదర్శినజీర్ ఆహ్మద్,ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్‌గౌడ్‌లు రెండు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం వారి వర్ధంతి సందర్భంగ వారి విగ్రహాలకు పూల మాల వేసి నివాళిలర్పించి దేశ స్వాతంత్రంకోసం వారి చేసి ప్రాణ త్యాగం పోరాటాల గురించి భవిష్యత్ తరాలకు తెలిసేలా ప్రభుత్వాలు చోరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ ఈర్ల రవి,ఎఐఎస్ఎఫ్ పట్టణ కన్వీనర్ వెంకటేష్,రాకేష్,ఆనద్ తదితరులు పాల్నొన్నారు.

స్వాతంత్ర ఉద్యమనాయకులను స్మరించుకోవాలి : ప్రిన్సిపాల్ పద్మ

దేశస్వాతంత్రం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగ వదిలివేసిన భగత్‌సింగ్,సుఖ్‌దేవ్ రాజగురువుల 93వ వర్థంతిని ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ కళశాల ప్రిన్సిపాల్ పద్మ మాట్లాడుతూ,దేశ నాయకులు త్యాగాలు వెలకట్టలేనివన్నారు.దేశ స్వాతంత్రం కోసం వారు వీరోచిత పోరాటం చేశారన్నారు,దేశ స్వాతంత్రం కోసం వారి చేసి ప్రాణ త్యాగం పోరాటాల గురించి భవిష్యత్ తరాలకు తెలిసేలా ప్రభుత్వాలు చోరవ చూపాలన్నారు. కార్యక్రమంలో శేఖర్,రాజు, బిందుశ్రీ, కిరణ్‌కుమార్,రాజు,రత్నయ్య,సరిత,సురేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన పోతినేని సుదర్శన



కామేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త :

మద్దులపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ నాయకులు గుండా వెంకట్‌రెడ్డి అక్కరాళ్ళ బిక్షా అమ్మ దశదిన కర్మకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి గనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి అంబి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి అడప ఉపేందర్, బాధావత్ శ్రీనివాస్, అనంతుల రాజశేఖర్, రామనాథం, సకినాల శ్రీనివాస్, సత్తి మల్లయ్య, లావుడ్యా రామ, కుందూరు వెంకటరెడ్డి, కె నర్సి రెడ్డి, మేడ నాగేశ్వరరావు, గుండా సత్తిరెడ్డి, అంగడాల సైదులు, సర్వయ్య, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ వర్దంతిన కొవ్వొత్తులతో ప్రదర్శన




కామేపల్లి,మార్చి 23, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం మద్దులపల్లి, పింజరమడుగు గ్రామాలలో భగత్‌సింగ్ వర్దంతి సభలను డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీఎం పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.... భగత్‌సింగ్ ఆశయాలను యువతీ యువకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు అడపా ఉపేందర్, సాయి, బొడ్డు అశోక్, బొడ్డు శ్రీనివాసు, బొడ్డు పవన్, కిన్నెర సతీష్, సొంబ, వినయ్, హరి, భూమిక, సీపీఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర రామచంద్రయ్యా, పి సంపత్, బి వెంకటేష్‌లు పాల్గొని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు.

## సమస్యత్మాక గ్రామాల్లో ట్రైనీ ఐపిఎస్ సందర్శన

ఖమ్మం రూరల్, మార్చి 23, ప్రభాతవార్త

త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రూరల్ మండలంలోని సమస్యత్మాక గ్రామాలైన తెల్దారుపల్లి, తల్లంపాడు గ్రామాలను ట్రైనీ ఐపిఎస్ అధికారిణి పి.మౌనిక శనివారం సందర్శించారు. ఎన్నికలు స్వేచ్చాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని నాయకులు, గ్రామస్తులకు సూచించారు. నేరచరిత్ర గలవారిపై నిఘా ఉంచామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, శాంతిభద్రతలకు సహకరించాలని ఆమె కోరారు. ఆమె వెంట రూరల్ ఎస్ఐ రామారావు, సిబ్బంది ఉన్నారు.




# ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

ఇల్లందు,అర్బన్,మార్చి, ప్రబాతవార్త23:



ఇల్లందు–మహబుబాద్ ప్రధాన రహదారి వెంట ఉన్న కోటీలింగా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగ గాయపడి కోమాలోకి వెళుతున్న క్షతగాత్రుడు కిషన్‌కు కానిస్టేబుల్ నాగరాజు సీపీఆర్ చేసి ప్రాణం పోశాడు.శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన గార్ల మండలానికిచెందిన వ్యక్తి.సీపీఆర్ ఆనంతరం అయనను మెరుగైన వైద్యం కోసం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఇదిఇలా ఉండగ నాగరాజు చేసిన సీపీఆర్‌తో నిండు ప్రాణం దక్కిందని అయన చేసిన సమయస్ఫూర్తిని పోలీసు అధికారులు,స్థానికులు అభినందించారు.

## ఇసుక నిల్వల సీజ్



అశ్వారావుపేట అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట పట్టణంలో సరైన అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఇసుకను అధికారులు సీజ్ చేయడం జరిగింది. స్థానిక దివానం బజార్‌లో ఇసుక నిల్వలపై అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు శనివారం ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించారు. కాగా నాలుగు గుట్టలుగా ఉన్న దాదాపు 106.55క్యూబిక్ మీటర్‌ల ఇసుకకు ఎటువంటి అనుమతులు లేవని గుర్తించి పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేసినట్లు తహశీల్దార్ కృష్ణప్రసాద్ తెలిపారు.

## ఎమ్మెల్యే జారెకు తానా సభలకు ఆహ్వానం



దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణకు తానా సభల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రం అందింది. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తానా సభలకు సంబంధించిన ఆర్గనైజింగ్ సిఇఓ దూలిపాల జ్యోతిరెడ్డి ఎమ్మెల్యే జారెకు సభలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. మే నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు అమెరికాలో జరగబోతున్న అమెరికా తెలుగు సంఘాల తానా మహాసభలకు హాజరు కావల్సిందిగా ఆహ్వాన పత్రికను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ్‌లో శ్రీమంతాలు



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిదిలోని జగ్గారం పంచాయితీ బూరుగు గుంపు అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం జరిపారు. దమ్మపేట ప్రాజెక్టు అధికారి జ్యోతి ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి సీతా మహాలక్ష్మీ సమక్షంలో సూపర్ వైజర్ హైమావతి గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పోషణ ఆహార పదార్థాలను అంగన్‌వాడి కేంద్రం పరిదిలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పాలు, గుడ్లు, బాలామృతం,ప్రతి రోజు అందించే ఆహారం లను తీసుకొని గర్భిణీలు ఆరోగ్య వంతంగా ప్రసవం చేయాలని కోరారు.ఆరు నెలల వయస్సు న్న చిన్నారులకు అన్న ప్రాశన కార్యక్రమాన్ని చేశారు. ప్రతి నెలా కేంద్రాల వద్ద జరిపే వివిధ పరిక్షలను సద్వినియోగం చేసుకొని సరైన మందులను తీసుకోవాలని కోరారు. అంతేగా కేంద్రం పరిదిలో ఉన్న విద్యార్థులను, ప్రతిరోజు క్రమం తప్పకుండా సెంటర్లకు పంపించాలని, అందుకు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇదివరకంటే అంగన్‌వాడీ కేంద్రాలలో మెరుగైన ఆహారాన్ని అందిస్తున్నారని, విద్యార్థి దశ నుండి రక్త హీనత లేకుండా మంచి ఆరోగ్యాన్ని పొందాలని అన్నారు.గర్భిణీలకు అవసరమైన ఇతర ఆరోగ్య సమస్యలగురించి, సలహాలు సూచనలు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో టీచర్స్ కుర్సం వెంకటమ్మ, కారం భద్రమ్మ,మడివి కమల,సులోచన, నూర్జహాన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# నారాయణపురంలో అధిక కరెంట్ బిల్లులు

## అధికారులకు, ప్రజలకు వాగ్వాదం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో విద్యుత్ వినియోగదారులు పలువురికి కరెంట్ బిల్లులు అధికంగా వచ్చాయి. దీంతో విద్యుత్ అధికారులకు, ప్రజలకు మధ్య శనివారం గ్రామంలో వాగ్వాదం జరిగింది. జీరో బిల్లు ఉన్న పలువురికి 25,27 రోజులకు గాను రూ.1700ల నుండి రూ.3వేల వరకూ రావడంతో పలువురు గగ్గోలు పెడుతున్నారు. కేవలం రూ.150ల బిల్లు వచ్చే వారికి ఏకంగా రూ.2500లు రావడంతో గ్రామంలో గందరగోళం నెలకొంది. దీంతో కరెంట్ బిల్లులు కట్టించుకోవడానికి వచ్చిన కరెంట్ అధికారులకు, గ్రామ ప్రజలకు తీవ్ర మాటల యుద్ధం జరిగింది. మాకు ఎప్పుడూ రూ.150 నుండి రూ.170 మాత్రమే వచ్చేదని కాని ఇప్పుడు ఏకంగా రూ.1700లు, రూ.2వేలు రావడం ఏమిటని పలువురు ప్రశ్నించారు. మరికొందరు మాకు రేషన్ కార్డు ఉందని మేము గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్నామని అయినా మాకు కరెంట్ బిల్లు వచ్చిందని మిరికొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు అధికంగా రావడానికి గల కారణాలు చెప్పాలని, పేదలకు న్యాయం చేయాలని గ్రామస్థులు పలువురు కోరుతున్నారు.

# జిరాక్స్ కేంద్రాలను తనిఖీ చేసిన డిటి



దమ్మపేట రూరల్ ,మార్చి 23 ప్రభాతవార్త : పదవ తరగతి పరిక్షలు జరుగుతున్న క్రమంలో పబ్లిక్ పరిక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను డిప్యూటీ తహశీల్దార్ వాణి శనివారం పరిశీలించారు. పరిక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిదిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను పరిక్షలు జరిగే సమయంలో తీసి ఉంచకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పట్టణంలో కొందరు యదేశ్చగా జిరాక్స్ కేంద్రాలను నడుపుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు ఆమే పరిశీలన జరిపారు. దీనిలో భాగంగా మండలపల్లి లో ఉన్న మీసేవా కేంద్రాన్ని మూయించారు. జిరాక్స్ సెంటర్లను నడపకూడదని తెలియదా...? అని డిటి అడిగిన ప్రశ్నకు బదులుగా మీసేవా కేంద్రం యజమాని తమకు ఎటువంటి సమాచారం అందివ్వలేదని సమాధానమివ్వడంతో డిటి ఏమీ మాట్లాడలేక పోయారు. తహశీల్దార్‌కు తగిన సమాచారం అందించిన తదుపరి ఆయన ఆదేశానుసారం జిరాక్స్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని డిటి తెలిపారు. స్థానికులు మాత్రం ఈ విషయంపై పలు విమర్శలు చేస్తున్నారు. రెవిన్యూ కార్యాలయానికి ప్రహరీ గోడ ప్రక్కనే జిరాక్స్ కేంద్రాన్ని యదేశ్చగా నిర్భయంగా నడిపిస్తుంటే మీ సేవా కేంద్రం యజమానికి వత్తాసుగా చూసీ చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటుగా ఉందంటూ ఆరోపణలు చేస్తున్నారు. సామాన్య పౌరులు ఫిర్యాదు చేస్తేనే అధికారులు స్పందిస్తారా..? అధికారులకంటూ ప్రత్యేకమైన నిబంధనలు, బాధ్యతలు ఉండవా..? అంటూ ప్రశ్నిస్తున్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



అశ్వారావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర కమిటీపిలుపు మేరకు లేబర్ కోడ్ల సవరణలు కోరుతూ ప్రచారం చేసూ సంతకాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత జనవరిలో జారీ చేసిన కనీస వేతనాలు ప్రాథమిక నోటిఫికేషన్‌లు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవన్నారు. కనీస వేతనం రూ.26వేలు తగ్గకుండా నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు నాగేంద్ర, రమేష్, రాంబాబు, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

# చిన్నారులకు సామూహిక అన్నప్రాసన



అశ్వారావుపేట అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త: పట్టణ సమీప బిఎస్ఆర్, వికలాంగుల కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలలో పోషకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోషణ పక్వాడ్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోషకాహారం గురించి, పోషకాహారం లోపం వలన వచ్చు అనర్థాల గురించి, పోషక విలువలు గల ఆహారం గురించి అవగాహన కల్పించారు. ముగ్గురు చిన్నారులకు అన్నప్రాసన



చేయగా 8 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేశారు. కేంద్రం పరిధిలో గల జీనుగు రవీంద్ర బిఎస్ఆర్ కేంద్రానికి 15 కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కె విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు కె విజయ, ఉష, ఇందు, రాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట ఆర్‌టిసి బస్టాండ్‌లో పారిశుద్ధ్య కార్యక్రమం





దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్‌లో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్‌టిసి బస్టాండ్ అధ్వానంగా తయారైన నేపధ్యంలో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, ఇతర అధికారుల ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేయించారు. డ్రోజర్‌తో లెవల్ చేసి చెత్త చెదారం తొలగించారు. ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణానికి బస్‌లు వస్తాయని ప్రయాణీకులు ఇక్కడకు వచ్చి బస్‌లు ఎక్కాలని కోరారు. అదే విధంగా బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు.

# ప్రజాపంథాలో పలు కుటుంబాలు చేరిక



దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త: సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్‌లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు చేరడం జరిగింది. దమ్మపేటలో శనివారం జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిక వారికి నాయకులు కెచ్చెల రంగారెడ్డి, ముద్దా భిక్షం, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్ తదితరులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదే విధంగా భగత్ సింగ్, రాజ్‌గురు, సుకదేవ్‌ల 93వ వర్ధంతి జరిపి వారికి



ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అనేక భూ పోరాటాలు చేసి పేదలకు పంచిన చరిత్ర పార్టీకి ఉందన్నారు. ఈ క్రమంలో పలువురు పోరాటాలతో జైలు నిర్బంధాన్ని అనుభవించారన్నారు. నేటి నల్ల దొరలు సాగిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతరం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోడెం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, కీసరి వెంకటేష్, కాక వెంకటేష్, కోండ్రు లక్ష్మి, పందూరి వీరబాబు, కిన్నెర దిరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలు



దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,23, భద్రాచల సీతా రాముల కళ్యాణానికి దమ్మపేట శ్రీ సీతా రామ భక్త కమిటీ ఆద్వర్యంలో గోటి తలంబ్రాలు సిద్ధం చేశామని కమిటి అధ్యక్షురాలు మురహరి సత్యవతి తెలిపారు.గోటి తలంబ్రాలను ముక్కోటి ఏకదశి రోజున ప్రారంబించి అత్యంత భక్తిశ్రద్దలతో పూర్తి చేశామన్నారు.గత 8 సంవత్సరాల నుండి కమిటి ఆద్వర్యంలో స్వామి వారి కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం చేసి భద్రాచల దేవాలయంలో అందిస్తూన్నామన్నారు. ఇప్పుడు స్వామి వారి కళ్యాణానికి సిద్ధం చేసిన తలంబ్రాలు సోమవారం భద్రాచల దేవాలయంలో అందించనున్నారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మురహరి గంగా,సరస్వతి, అర్చన,అత్తూలూరి కుమారి, సీతారత్నం,విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఇసుక విక్రయాలు ప్రారంభం

అశ్వారావుపేట రూరల్, మార్చి 23 ప్రభాతవార్త: ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలను శనివారం మండలంలో ప్రారంభించారు. నారాయణపురం పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ ఇసుక రీచ్‌ను ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వలను ఇకనుండి చౌక ధరకే ఇసుక లభిస్తుందన్నారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ ఇసుక రవాణా ఈ రీచ్‌లో జరుగుతుందని, ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని తెలిపారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్‌లైన్ విధానంల జరుగుతాయని పేర్కొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాల కోసం పోరాడాలి....



**కారేపల్లి,మార్చి 23, ప్రభాతవార్త :** సింగరేణి మండలం పోలంపల్లిలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా న్యూడెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ నాయకులు తేజానాయక్ మాట్లాడుతూ.... భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు భారత విప్లవానికి పునాది వేశారు. బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై ఈ దేశ ప్రజలలో విప్లవ స్ఫూర్తి నింపిన భగత్‌సింగ్ గొప్ప వాడని అన్నారు. మన స్వాతంత్ర్యం మన చేతుల్లోనే ఉన్నదిన సూచించారు. దేశ ప్రజల పోరాట స్ఫూర్తిని గ్రహించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ పోరాటాలను అణచివేసే ప్రయత్నం చేసిందన్నారు. నవ యువకుడు, ఉరుకలేత్తే ఉత్తేజుడు ఢిల్లీ పురవీధులలో ఎర్ర కాగితాలను వెదజల్లి, బ్రిటిష్ పార్లమెంట్‌లో పొగ బాంబులు విసిరిన ధైర్యశాలని కొనియాడారు. సమ సమాజ స్థాపకుడు షాహిద్ భగత్‌సింగ్ సరిగ్గా ఇదే రోజు రాత్రి 1931రాత్రి 7గంటలకు బ్రిటిష్ ప్రభుత్వం 3గురు విప్లవ వీరులను ఉరితీసిందని, అప్పటికే అతను వయస్సు 23సంవత్సరాలు, చిన్న వయస్సులోనే మాతృభూమి కోసం నేలకొరిగిన త్యాగధనుడు భగత్‌సింగ్ అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య కులం, మతం, దేవుడి పేరుతో వైరుధ్యాలను సృష్టించి 3వ సారి అధికారంలోకి రావడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల పండుగలు చేసుకుందన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు చేయాలన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల అమరత్వం స్ఫూర్తితో పోరాడాలని, వారి త్యాగం వృధా కాదని, ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిదాస్, మోతిలాలన, వీరన్న, గణేష్, రాము, అజయ్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో శ్రీసత్యసాయి వేద పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమాలు

**వైరా,మార్చి23,ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు, వేద పాఠశాల నందు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో 25వతారీఖున సోమవారం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైరాలోని శ్రీసత్యసాయి వేద పాఠశాల నందు శ్రీవారి దివ్య సన్నిధిలో ఏప్రిల్17న శ్రీరామనవమి పండుగ వేడుకల నిర్వహణకు శుభారంభ సూచనగా మహిళా విభాగం వారిచే సోమవారం పౌర్ణమి ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు శ్రీసత్యసాయి వేద పాఠశాల వైరాలో వేదమంత్రాలు, స్వామి సంకీర్తనల నడుమ పసుపు కొమ్ములు దంచుట గోటితో తలంబ్రాలు తీయుట తలంబ్రాలు కలుపుట కార్యక్రమం ఉంటుందని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఉదయం 10.45 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్‌జె.రత్నాకర్మేనేజింగ్ ట్రస్టీ శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రశాంతి నిలయం వారి ఖమ్మం జిల్లా పర్యటన స్వామి ఆశీస్సులతో మనందరి సమిష్టి కృషితో దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా అభినందన కార్యక్రమం, హోళీ పండుగ వేడుకలు ఉట్టికొట్టే కార్యక్రమం కూడా ఉంటుందని, మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అందరు సమితి కన్వీనర్లు కార్యవర్గ సభ్యులు భజన మండలి కన్వీనర్లు యూత్ సభ్యులు మహిళా సభ్యులు, సీనియర్ సభ్యులు, యాక్టివ్ సభ్యులు హాజరు కావాలని అధ్యక్షులు తెలిపారు.

## పార్లమెంటు ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష



**వైరా,మార్చి23,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ కేంద్రంలో మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ మాట్లాడుతూ మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికలకు సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సమర్ధవంతంగా పరిశీలించి మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బిల్డింగ్‌లకు రంగులు వేయించాలని కోరారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు రూట్‌మ్యాప్‌లను కూడా పరిశీలించాలని కోరారు. సెక్టార్ అధికారులు ఎనినకలకు సంసిద్ధం కావాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసరావు, ఐదు మండలాల సెక్టార్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వామ్మో టిబి(క్షయ) వ్యాధి...? భయపడొద్దు...

**అవగాహనతోనే తరిమేయొచ్చు...**

**నేడు వరల్డ్ టిబి డేపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం**

**కొణిజర్ల, మార్చి23, ప్రభాతవార్త:** మార్చి24 అనగా మనందరికి గుర్తొకొచ్చేది ప్రపంచ టివి దినం అని పాటిస్తాము. అంతటి ప్రాణాంతక మహామ్మారి అయిన టిబి జబ్బు(క్షయ వ్యాధి) ఈ పేరు వింటేనే ఎవరికైనా ఒళ్ళు జల్లుమనిపించి ఆమడ దూరంలో ఉంటాం. క్షయవ్యాధి ప్రాణాంతకమైన మైకో బాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ సూక్ష్మజీవి బ్యాక్టీరియా అంటువ్యాధి అతి సాధారణంగా మనసుల్లో సోకి వ్యాప్తి చెందడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా లక్షల మందికి క్షయ వ్యాధి చెంది కబలించుకుపోవడం సర్వసాధారణం, ఇంతటిక్షయమహామ్మారి బారిన పడ్డ బాధితులను ప్రపంచవ్యాప్తంగా చూస్తే మన భారతదేశంలోనే మొదటి స్థానంలో అత్య ధిక మంది క్షయ వ్యాధి పీడితులు ఉండ డం గమనార్హం. ఈ క్షయ వ్యాధిని ఎదుర్కో వడానికి పెద్దగోపతి ప్రాధమిక వైద్యశాల వైద్య లు కొట్టి రమేష్ సూచనలు, సలహాలు వారి మాటల్లో...

**క్షయ వ్యాధి ఎలా, ఎవరికి వస్తుంది...!**

ఈ వ్యాధి సాధారణంగా క్షయ వ్యాధిగ్రస్థులు దగ్గినప్పుడు గాలి ద్వారా చుట్టుప్రక్కల వారికి వ్యాప్తి చెందడమే కాక దగ్గరి సంబంధ వ్యక్తుల్లోను, వంశపారంపర్యంగాను, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలోను సోకడం, క్రమం గా ఇతర అవయవాల్లోకి ప్రవేశించి వ్యాధి తీవ్రతరమవుతుంది. ఈ వ్యాధి ఎటువంటి వయసుతో సంబంధం లేకుండా అన్ని రకాల వయసుల వారికి శరీరంలోని వివిధ అవయవ భాగాల్లో ప్రధానంగా ఊపిరితిత్తులకి సోకడంతో పాటు, ఎముకలు, చర్మ, ప్రేగులకు వ్యాధికారక టిబి బ్యాక్టీరియా సోకి క్రమంగా వారిని క్షీణిం పచేస్తూ ప్రాణాంతక మహామ్మారి రూపుదిద్దుకుటుంది.

**క్షయ లక్షణాలు రాకుండా నివారించాలంటే ఏం చేయాలి...!**

క్షయ మహామ్మారి రాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ టిబిపై కనీస అవగాహన తప్పని సరిగా ఉండాలి. సాధారణంగా ప్రతిఒ క్కరూ తరచుగా అనారోగ్యం బారిన పడడం సర్వ సాధారణమే.. అంటే క్షయ వ్యాధి లక్షణాలు కనిపెట్టాలంటే ఎవరిలోనైనా రెండు వారాలకు మించి దగ్గు రావడం, దగ్గుతో పాటు తెమడ రావడం, తెమడలో రక్తపు చారలు కనపడటం, రోజు సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, తినాలని పించకపోవడం, అధికంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు గమనించి క్షయ వ్యాధి సోకినట్లు ఉన్నట్లు అనుమానించి వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు చేయు నిర్ధారణ పరీక్షలైన తెమడ పరీక్షతో పాటు ఇతర పరీక్షలు ద్వారా నిర్ధారించుకోవాలి. ఒకవేళ క్షయ వ్యాధి ఉందని వైద్యుల ద్వారా నిర్ధారించుకున్నట్లయితే వెంటనే వారి సూచనల మేరకు క్రమం తప్పకుండా(ఒక్కరోజు కూడా ఆపకుండా) మందులు వాడుకొని క్షయ వ్యాధిని అంతం చేసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**క్షయ మహామ్మారిని అవగాహనతోనే నివారించవచ్చు...**

క్షయ వ్యాధి రాకుండా ఉండాలంటే నివారణ చర్యల్లో భాగంగా ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. కర్చీఫ్ గాని, లేనియెడల చేతిని గాని అడ్డం పెట్టుకోవాలి. సరైన పోషకాహారం తీసుకోవడం, అప్పుడే పుట్టిన చిన్నారి పిల్లలకు బిసిజి టీకా తప్పనిసరిగా వేయించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత నియమాలు పాటించినట్లయితే క్షయ వ్యాధే కాకుండా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని పలువురు వైద్యులు సూచిస్తున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న గౌసుద్దీన్



**కారేపలి, మార్చి 23, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం జనగామ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సమావేశంలో కారేపల్లి మండలానికి చెందిన 10వ వార్డు మాజీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పల్లారాజేశ్వర్‌రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గంకు చెందిన 5మండలాల మీడియా కో ఆర్డినేటర్లు అజ్మీరా నర్సింహా (రైలు) బూక్యా నర్సింహా, ధారావత్ వికాస్, బానోత్ రాజేష్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన మేదరి టోనీ



**కారేపల్లి,మార్చి 23, ప్రభాతవార్త :** ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం పుట్టినరోజు వేడుకలు హైదరాబాదులో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు కారేపల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ, జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొడ్డు బొందయ్యతో కలిసి వారి నివాసంలో శాలువా కప్పి, కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దీవించారు. ఈ పుట్టినరోజు వేడుకలలో యువ నాయకులు నవీన్ పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం...



**కారేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త :** భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడుదామని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ రాకేష్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ 93వ వర్ధంతి కారేపల్లి మండల కేంద్రంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 23ఏళ్ళ వయస్సులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు.

# విధి నిర్వహణలో జేవీఆర్ ఓసీ పీవో సేవలు మరువలేనివి

## పీవో వెంకటాచారికి మైన్ సెక్యూరిటీ సిబ్బంది ఘన సన్మానం

*సత్తుపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు మైన్‌లో ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎస్. వెంకటాచారి కార్మికుల పట్ల ఆయన ప్రవర్తన, ఆయన చూపిన ఔన్నత్యం మరువలేనిదని జేవీఆర్ ఓసీ మైన్ సెక్యూరిటీ సిబ్బంది కొనియాడారు. ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎస్. వెంకటాచారి కొత్తగూడెం సింగరేణి ర్పోరేట్‌కు బదిలీపై వెళ్తున్న సందదర్భంగా జేవీఆర్ మైన్ సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. శనివారం



స్థానిక గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవీ నర్సింహారావు, ఎస్.ఓ.టు పి. నర్సింహారావు సమక్షంలో సెక్యూరిటీ సీనియర్ ఇన్స్‌పెక్టర్ అజాముద్దీన్ తన సిబ్బందితో వెంకటాచారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పట్ల వెంకటాచారి ప్రవర్తన, తీరు కార్మికులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, బొగ్గు వెలికితీతలో ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటాచారి కనబరిచిన ఉన్నత భావాలను, ఆయన సేవలనుకొనియాడారు. నూతనంగా జేవీఆర్ మైన్ ప్రాజెక్టు అధికారిగా విధుల్లో చేరిన ఎన్‌వీఆర్. ప్రహ్లాద్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమేదర్ శ్రీనివాసరావు, మల్లేష్, సెక్యూరిటీ సిబ్బంది రవీంధర్‌రెడ్డి, ఎ.వి.వి. సత్యనారాయణ, జోసెఫ్, కనకయ్య, సుధాకర్, రాంబాబు, కుమార్, ప్రైవేట్ సూపర్‌వైజర్లు, గుర్రం రామకృష్ణ, కొక్కెర గడ్డ నగేష్,, పాలకుర్తి సుందర్‌రావు, ప్రభుత్వ మరియు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

*సత్తుపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో సీపీఐ యోజన సమాఖ్య ఆధ్వర్యంలో విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్‌ల 93వ వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలో ఆర్టీసీ రింగ్ సెంటర్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ యోజన సమాఖ్య ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

అనంతరం సీపీఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ మతోన్మాధం నుండి దేశాన్ని కాపాడుకోవడమే విప్లవ వీరులకు ఇచ్చే ఘననివాళులు అని ఆయన అన్నారు. దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం సిరు ప్రాయంలోనే ఉరితాళ్లను ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌లని దండు అన్నారు. బ్రిటీష్ పార్లమెంట్ భవనంపై ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాంబ్‌లు వేసి తమ నిరసన తెలియజేసిన యోదులు అని క్షమా భిక్ష పెడతామని బ్రిటీష్ వారు రాయబారం పంపినా తిరస్కరించిన మహోన్నతమైన విప్లవ వీరులు వీరు ప్రపంచానికే వారు ఆదర్శమని వీరు చూపించిన మార్గంలో మనం పయణించాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ





కార్యక్రమంలో సీపీఐ టౌన్ కార్యదర్శి ఎస్. రామకృష్ణ, రజిత సంఘం నాయకులు రావి నారాయణరావు, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్‌కె. అమీద్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మీ, పాలకుర్తి వీరయ్య, మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్‌కె. రంజాన్‌బీ, యువజన సమాఖ్య నాయకులు కొత్తూరు అజయ్, బెజవాడ నరేంద్ర, ఎస్‌కె. లాల్ మహ్మద్, ఫుట్ పాత్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ, ఆటో యూనియన్ నాయకులు కేశవరావు, కృష్ణ, తులసమ్మ, దయామణి, వెంకటేశ్వరరావు, మరియమ్మ, రమణ, జ్యోతి, ప్రభాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐటియుసి భగత్ సింగ్ వర్ధంతి :**

సత్తుపల్లిలోని ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి ఏఐటియుసి నాయకులు ధార భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్‌రావు, ఫిట్ కార్యదర్శి జి. నర్సింహారావు, అసిస్టెంట్ కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌లు ఈ దేశం, ప్రపంచం ఉన్నంత కాలం వారు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోతారని వారు చూపిన అడుగు జాడల్లో నడిచి ప్రజా స్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని కాపాడటమే వారికి ఇచ్చే ఘన నివాళులు అని ధారా భీమయ్య, సూర్య ప్రకాష్‌రావు, నర్సింహారావులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ మెన్ ఇంచార్జి బాల సుబ్రహ్మణ్యం, ఎరిలే ఇంచార్జి రాంమ్మోహన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండు కోట్ల తలంబ్రాలతో రామ నామం జపిస్తూ భక్తిని చాటుకుంటున్న పుల్లయ్యబంజర్‌వాసులు

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీ నుండి భద్రాచలంకు ఒలిచిన తలంబ్రాలు శ్రీరామునికి సమర్పించుటకు, మహిళలు, పురుషులు 110 మంది కలిసి శనివారం తెల్లవారుజామున గం. 5.00లకు కాలినడకన భద్రాచలం బయల్దేరారు. పుల్లయ్య బంజర్ నుండి పడమట లోకారం మీదుగా అన్నారుగూడెం నుండి భద్రాచలం హైవే రోడ్డుకు కాలు నడక దారిన తలంబ్రాలు తీసుకుని బయలుదేరారు. భక్తులు పది రోజుల నుండి రామ నామం జపిస్తూ, ధాన్యమును వలిచిన తలంబ్రాలు సుమారు రెండు కోట్ల వడ్ల గింజలు గోటితో వలచి శనివారం భద్రాచలం శ్రీరాముల వారికి సమర్పించుటకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో భక్తులు కిష్టంశెట్టి నరసింహారావు





దంపతులు, బుర్రి వెంకట రామయ్య దంపతులు, నున్నా నర్సయ్య దంపతులు, బొబ్బిలి పద్మావతి, కాకిత సత్యవతి, కురివేల కృష్ణమాచారి దంపతులు, కాకిత రామారావు దంపతులు పోలోజు శ్రీను చారి దంపతులు, నీలం అంజయ్య, అబ్బూరి వెంకటయ్య దంపతులు, వాసిని కిషోర్, గంగవరపు పుల్లమ్మ, పురం వాసు దంపతులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కొత్తగూడెంలో బెటాలియన్ సీఐ ఉదయ్‌కిరణ్ శనివారం మధ్యాహ్నం భక్తులకు నిమ్మరసం బాటిళ్ళు, అల్పాహారం అందజేశారు. శనివారం రాత్రి పాల్వంచ పెద్దమ్మ గుడి లో బస చేసి, ఆదివారం తెల్లవారుజామున గం. 5.00లకు బూర్గంపాడు మీదుగా సోమవారం ఉదయం కెల్లా ఈ పుల్లయ్య బంజర్ భక్తులు భద్రాచలంకు చేరుకుని స్వామివారికి వలచిన తలంబ్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించనున్నారు.

## చాంబర్‌పై మూత ఏర్పాటు చేయాలి

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*

కల్లూరు ఆర్టిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న మిషన్‌భగీరథ గేట్ చాంబర్‌కు నీరు లీకేజీతో కలుషిత నీరుగా తయారై, నీరు నిల్వ ఉండి కల్తీ అవుతుంది. చెత్తా చెదారం చేరటంతో దోమలు, ఈగలు వృద్ధికి కారణమవుతోంది. అధికారులుచాంబర్‌పైమూతనుఏర్పాటుచేయాలనిప్రజలు కోరుతున్నారు.






**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## 27న కుర్నవల్లిలో బొడ్రాళ్ళ ప్రతిష్ఠా మహోత్సవాలు

*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీశ్రీశ్రీ వేంకటచలపతి స్వామి వారి దేవాలయంలో శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠ, శ్రీ అభయాంజనేయస్వామి, విఘ్నేశ్వర స్వామి వార్ల నాభిశిలలు (బొడ్రాళ్ళ) ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 27వ తేదీ ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 25వ తేదీ నుండి ఆలయంలో పూజారులు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలతో ప్రారంభమయ్యే కార్యక్రమాలతో పాటు 27వ తేది ఉదయం గం. 9:45 నిమిషాలకు వేలాది మంది భక్తుల నడుమ బొడ్రాళ్ళ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా మహోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు.

## యువత భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి




*పెనుబల్లి, మార్చి 23, ప్రభాతవార్త*

నేటి విద్యార్థులు, యువత భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాన్ రోష్నిఖాన్, జిల్లా కమిటి సభ్యుడు భూక్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్స వాల్లో భాగంగా స్థానిక చలమాల సూర్యనారాయన భవనంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసి వీరులు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు అని అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి



*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

కామ్రేడ్స్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రమైన తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ పోరాడిన ఘట్టాలను స్మరించుకున్నారు. నేటి యువతరం భగత్‌సింగ్ బాటలో పయనించినప్పుడే వారికిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు రాఘవరావు, కృష్ణయ్య, నరేష్, ప్రవీణ్, నరసరావు, గోపి, వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకట కృష్ణ, సైదా, జగన్, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన భట్టు రాంజీనాయక్

కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త) :



సీఎం రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ఆదివాసీ స్టేట్ జాయింట్ కో ఆర్డినేటర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భట్టు రాంజీనాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ, గిరిజనుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. దీంతో సానుకూలంగా సీఎం స్పందించిన్నట్లు రాంజీనాయక్ తెలిపారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పోరాడుదాం

కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):

23ఏళ్ళ వయస్సులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యా కాషాయీకార ణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు పోరాడాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ రాకేష్ శనివారం పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో

## రాంబాబుని అభినందించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త) :



కామేపల్లి పీఏసీఎస్ నూతన వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబా బును ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాద వ్ వారి స్వగృహంలో శాలువా కప్పి శనివారం సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా, తాత్కాలిక చైర్మన్‌గా రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోత్ నర్సింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శని త్రయోదశి పూజలు



కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త) :

కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో శని త్రయోదశి సందర్భంగా నవగ్రహాలకు విశేష పూజలు శనివారం నిర్వహించారు. గ్రహదోష నివారణకై వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తెల్లవారుజామునే శివాలయానికి చేరుకొని పూజలు జరిపారు. తుంగతుర్తి సాయిరామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జర్పల రాము, పీ.సందీప్, నగేష్, సత్యానారాయణ, పి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణతో భట్టు భేటీ

కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):



బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ్‌తో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భట్టు నాగేశ్వరరావు శనివారం మర్యాదపూ ర్వకంగా భేటీ అయ్యారు. డీకే అరుణతో మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకునే దిశగా గిరిజన తండా, పల్లె ప్రాంతాలను విస్తృతంగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని నరేంద్రమోడీని 3వ సారి భారతదేశానికి ప్రధానమంత్రి అయ్యే విధంగా భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కలిసి కట్టుగా పనిచేసే విధంగా దిశా నిర్దేశం చూపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక సీట్లు గెలిచి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని చర్చించారు.

## భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



నేలకొండపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):

అమరజీవి భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. అమరజీవి భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలు శనివారం నేలకొండపలి లోని రావెళ్ళ భవన్ నందు సిపిఎం, రైతు సంఘం, వ్యసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి భగత్‌సింగ్ చిత్రపటంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు రచ్చ నర్సింహారావు, ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎర్ర తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, బొడ్డు మధు, రాసాల నవీన్, వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, చారీ, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడికు ఘన సన్మానం

కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):

కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన పింజరమడుగుకు చెందిన గుజ్జర్లపూడి రాంబాబుకు శాలువా కప్పి పూలమాలతో శనివారం ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఖమ్మం నగరం ఐఎన్‌టీయుసీ యూత్ అధ్యక్షులు బత్తుల వీరబాబులు సన్మానించి రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, రైతులకు మెరుగైన సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## గ్రామ గ్రామాన పోషణ పక్షోత్సవాలు



పెనుబల్లి, మార్చి 23, (ప్రభాతవార్త)

స్త్రీ శిశు సంక్షేమ శాఖ కల్లూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో శనివారం పోషణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత పక్షం రోజులుగా జరుగుతున్న పోషణ పక్షోత్సవాల ముగింపు రోజైన శనివారం సూరయ్య బంజర్ తండా, అడవిమల్లేల, అగ్రహారం గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులకు పోషణ పక్షోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆ సెంటర్ల పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాలు, బాలింతలైన తల్లుల పిల్లలకు అన్నప్రాసనాలునిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలను ప్రదర్శించి, వాటి యొక్క ఆవశ్యకతను వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సత్యావతి, ఉషారాణి, రాణి, క్రాంతి, మాధవి, ఆయాలు కళ్యాణి, మంగమ్మ, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ధనమూర్తి కుటుంబానికి పరామర్శ

ముదిగొండ, మార్చి 23, (ప్రభాతవార్త) :

బీఆర్ఎస్ నాయకులు శనివారం మండలంలో పర్యటించారు. వల్లభి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు బిచ్చల ధనమూర్తి కుమారుడు అనిల్ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల నాయకులు పోట్ల ప్రసాద్, అడ్వకేట్ బిచ్చల తిరుమలరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## విష్ణుసమస్రనామం పారాయణం



నేలకొండపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):

హైదరాబాద్‌లోని బండ్లగూడ సమీపంలోని కృషినగర్ లోని విష్ణుసహస్రనామ క్షేత్రంకు చెందిన 50 మంది భక్తబృందం శనివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు విష్ణుసహస్రనామం పారాయణం చేసారు. విష్ణుసహస్రనామం క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు జాగర్లపూడి లక్ష్మీనారాయణ నేతృత్వంలో అధ్యక్షుడు లంక వెంకటరామశాస్త్రీ ఆధ్వర్యంలో మహిళలు, పురుషులు అత్యంత భక్తిభావంతో విష్ణుసహస్రనామం పారాయణం చేసారు. ఈసందర్భంగా లంక వెంకటరామశాస్త్రీ విలేకరులతో మాట్లాడుతూ శ్రీమహావిష్ణు అవతారాలలో శ్రీరామచంద్రమూర్తి అవతారం కూడా ఒకటని ఆయన అన్నారు. అటువంటి శ్రీరామచం ద్రుమూర్తికి పరమ భక్తుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలోని రామదాసు ధ్యాన మందిరం నందు విష్ణుసమస్రనామం పారాయణం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ గ్రామంలోని శైవ, వైష్ణవ దేవాలయాలు కూడా సందర్శించామని, చాలా బాగున్నాయని ఆయన అన్నారు. భక్తరామదాసు జన్మస్థలంను సందర్శించడం తమ పూర్వజన్మసుకృతం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి అనంతరాములు, హరి శ్రీనివాస్, నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఇంచార్జ్ ఈవోగా కే.శ్రీకాంత్



నేలకొండపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఇంచార్జ్ ఈవోగా కే.శ్రీకాంత్‌ను దేవాదాయశాఖ ఉన్నతాధికారులు నియమించారు. శనివారం దేవాలయం నందు ఇంచార్జ్ ఈవోగా కే.శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని వివిధ దేవాలయాలకు కూడా ఇంచార్జ్ ఈవోగా కే.శ్రీకాంత్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇక్కడి వివిధ దేవాలయాల దేవాదాయశాఖ ఈవోగా పని చేసిన పి.నారాయణాచార్యులును కూసు మంచి మండలంలోని జీళ్ళచెర్వు దేవాలయం భూములలో అక్రమ మట్టి త్రవ్వకాల అక్రమాల విషయమై దేవాదాయశాఖ కమీషనర్ సస్పెండ్ చేసారు. దీంతో ఈవో కే.శ్రీకాంత్‌ను ఇక్కడి దేవాలయంలకు ఇంచార్జ్‌గా ఈవోగా నియమిస్తూ దేవాదాయశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో గతంలో పని చేసి సస్పెండ్‌కు గురైన మాజీ ఈవో పి.నారాయణాచార్యులు, దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, స్థానిక వివిధ దేవాలయాల అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, లక్ష్మీనర్సింహశాస్త్రి, ముదుంబై రామానుజా చార్యులు, శివయ్య, దేవాలయాల సిబ్బంది చింతేటి కృష్ణమూర్తి, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం, వార్డులలో సేకరిస్తున్న తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే గ్రామపంచాయతీలోని రికార్డు అన్ని సక్రమంగా నిర్వహించాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, వైకుంఠదామం, యూబీ సెంటర్‌లోని ఖాళీ స్థలంను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రపంచంలోనే పేరుగాంచిన శ్రీసీతారామ చంద్రస్వామి వారు కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి ప్రతి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన



భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతి రోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నార్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రటరి సెక్రటరి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని, వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని అన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయి. వాటి జాబితా తయారు చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో నడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, వైకుంఠ దామంలో ఫెన్సింగ్ ప్లాట్ఫాం పాడైపోవడం వలన వాటిని మరమ్మత్తులు చేయడానికి, దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతి రోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామపంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తి చేయాలని, భద్రాచలంకు వచ్చే భక్తులకు ఏమాత్రం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాచీన సాంప్రదాయ ప్రయోజనాలు మెరుగు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హితవు**

కార్పొరేషన్, మార్చి23, ప్రభాతవార్త:-

రోగనిరోధక శక్తిని పెంచుతూ మానవుడి శరీరంలోని వేడిని తొలగిస్తూ తక్కువ మోతాదులో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే ప్రాచీన సాంప్రదాయ రుచుల ప్రయోజనాలు తాటిబెల్లం యొక్క ఖనిజాన్ని పునరుద్ధరిస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్,చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మిల్లెట్ నీలాలి తాటిబెల్లం, రెస్టారెంట్,అల్పా అంగడి బ్రాంచిని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలని సొంతలాభం కొంతమానుకొని వ్యాపార అభివృద్ధికి దోహద పడాలని హితవు పలికారు. సారంగి ఉపేంద్ర ఫుడ్స్ ఆర్గానిక్ యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మునగంటి శ్రీకాంత్, చిన్నంశెట్టి గౌతమ్, వాసిరెడ్ల గౌతమ్, వరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల హాజరై విజయ వంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## టెన్త్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, మార్చి23, ప్రభాతవార్త:-

పదోతరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శనివారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్యశిబిరం త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు.ఎండల దృష్ట్యా వైద్యశిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర అందుబాటులో ఉంచాలన్నారు.ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు.పరీక్షా పత్రాలు,జవాబు పత్రాల రవాణా, పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు.మొబైల్‌ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతో పాటు సిబ్బందిని ఫ్రిస్కింగ్ ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర ఛీఫ్ సూపరింటెండెంట్ బి.శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సిహెచ్.స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శాఖల కార్యాలయాలను ఆకస్మిక తనఖీ చేసిన అదనపు కలెక్టర్

ఖమ్మం, మార్చి23, ప్రభాతవార్త:-

అధికారులు, సిబ్బంది కార్యాలయ పనివేళలు పాటించాలని, విధుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు.శనివారం అదనపు



కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని వివిధశాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.సిబ్బంది గైర్హాజరుకు అధికారుల ముందస్తు అనుమతి పొందాలని, అనుమతి లేని గైర్హాజరు అయితే శాఖపరచర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యాలయం లోపల,పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

**-రూ.16,66,000ల విలువైన గంజాయి స్వాధీనం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని శుక్రవారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై విజయ్‌లక్ష్మీ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుంచారు. ఈ తనిఖీల్లో ఓ బొలెరో వాహనాన్ని తనిఖీ చేయడం కొరకు ఆపుటకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనంను ఆపి తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత గంజాయి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో వెంటనే వాహనంను, వాహన దారుడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం శనివారం పట్టుబడిన గంజాయి వివరాలను పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మి పాత్రికేయులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సిద్దిపేట జిల్లాకు చెందిన కోటగిరి గణేష్ అనే వ్యక్తి డ్రైవింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోక పోవడం వలన సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన చిన్ననాటి స్నేహితుడు అయిన మహారాష్ట్ర రాష్ట్రంలోని షోలా పూర్‌కు చెందిన రాజన్ అను వ్యక్తిని కలిసి చెప్పగా, అతను గంజాయి వ్యాపారం చేస్తున్నానని, దాని కోసమే ప్రత్యేకంగా కొనుగోలు చేసిన ఏపీ28డీకే 6558 బొలెరో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తే ఎక్కువ డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఒప్పుకుని, అతని వద్ద నుంచి ఆ వాహనంలో బయలుదేరి చింతూరు పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని లోడ్ చేసుకుని వెళ్తున్నాడని విచారణలో తేలిందని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి బరువు 66 కిలో 670 గ్రాములు ఉందని, దీని విలువ రూ.16,66,000 ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన గణేష్ అను నిందితుడిని రిమాండ్‌కు తరలించి, రెండో వ్యక్తి గురించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర, కళాశాలల్లో చదివే పిల్లలు మత్తు పదార్థాలను అలవాటయ్యి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నా రని, జిల్లాలో కూడా యువత మత్తు పదార్థాలను విని యోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి**

**- పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, మార్చి 23 – ప్రభాతవార్త:

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ



ఓటుహక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్‌లు, జూదం, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యం, నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్టులలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని అన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేస్తే బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, ఇల్లెందు డీఎస్పీవన చంద్రభాను, మణుగూరు డీఎస్పీ రవీం దర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా హోలీ వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి23,ప్రభాతవార్త:-

స్థానిక శ్రీనగర్‌కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హోలి వేడుకలలో పాల్గొని తమ




స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో హోలి వేడుకలు

ఖమ్మం,విద్యావిభాగం,మార్చి23, ప్రభాతవార్త:-

స్థానిక వీడియోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో హోలి వేడుకలు శనివారం వేడుకగా జరిగాయి. ఈ వేడుకలో చిన్నారులు ఒకరికి ఒకరు సహజ సిద్ధమైన రంగులను పూసుకొని




సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె.నీలిమ మాట్లాడుతూ ప్రకృతిలో ఎన్నో రంగులు ఉన్నాయని, మన జీవన విధానం కూడా రంగులతో మమేకమై ఉంది అని ప్రకృతిలో రంగులన్నీ జీవిత తత్వాన్ని బోధిస్తాయని తెలి పారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ రాజు వాసిరెడ్డి, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.